



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




సంపుటి: 01 | అనంతపురం | సంచిక : 271 | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## 2027మార్చికి 1.12కోట్ల
# పాస్ పుస్తకాల పంపిణీ

- ఇక భూ రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరు
- 1.37 లక్షల ఎకరాల ఇనాం భూముల్ని 22ఏ నుంచి తొలగింపు
- ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికే పాస్ పుస్తకం
- రాజధాని నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లని తప్పుడు ప్రచారం
- కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తికి మహిళల గురించి మాట్లాడే అర్హతుందా..?
- అధికారంలో ఉంటే విధ్వంసం...లేకపోతే బెదిరింపులు
- మినీ గోవాగా సూర్యలంక బీచ్ అభివృద్ధి
- సూరేపల్లి 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో

**వేమూరు, సూర్య వాస్తవం:** రాష్ట్రంలో భూ సమస్యలను లేకుండా చేసేందుకు ప్రభుత్వం పని చేస్తోందని, 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టదారు పాసు పుస్తకాలను పంపిణీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా అవినీతికి తావు లేకుండా పాసుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆటో మ్యుటేషన్ తర్వాత నేరుగా ఇంటికి పాస్ పుస్తకాలను పంపాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. వేదికపై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. వారి సమక్షంలోనే పొలం వివరాలను అధికారులతో చదివి వినిపించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పభుత్వంలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిని కట్టడి చేసేందుకు బ్లాక్ మెయిల్ చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రతీ గ్రామంలో, ప్రతి ఇంటిలో భూ వివాదాలకు తెరలేపి భయానక వాతావరణం సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపైనా జగన్ తన ఫోటో వేసుకున్నాడు. సరిహద్దు రాళ్లపైనా బొమ్మలు చెక్కించుకున్నాడు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. ప్రజల ఆస్తులకు భద్రత, ప్రజల జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతీ నెల నేను స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాను. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు. భద్రత, జీవనాధారం. అర్జీల్లో రెవెన్యూ సమస్యలవే ఎక్కువగా ఉంటున్నాయి. అందుకే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సంకల్పించాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే 2.0 చేపట్టాం. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తి చేశాం. 2027 మార్చి నాటికి రీ సర్వే పూర్తి చేసి ప్రతి ఒక్కరికి రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం. ఈ జనవరి నుంచి మార్చి వరకు 21.23 లక్షల కొత్త పాసుపుస్తకాలు ఇచ్చాం. ఈ నెలలో 356 గ్రామాల్లో 1,56,433 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. జూలై నాటికి మరో 9 లక్షల పట్టాదారు పుస్తకాలు ఇస్తాం. 11,099 గ్రామాల్లో కొత్తగా ఇవ్వాల్సిన 80 లక్షలు పాస్ పుస్తకాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పంపిణీ చేస్తాం. 1.10 కోటి మందికి పాస్ పుస్తకాలు ప్రజలకు అందిస్తాం. కరెన్సీకి వాడే టెక్నాలజీనే పాస్ పుస్తకాలకూ వాడుతున్నాం. భవిష్యత్‌లో ఎవరూ రికార్డులు తారుమారు చేయలేరు. రాజీలేకుండా మూడుసార్లు పట్టాదారుకు చెప్పి ఈ కేవైసీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపరింగ్ చేయకుండా వాటిని భద్రపరిచేందుకు బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం. క్యూఆర్ కోడ్ పెట్టాం. రికార్డుల లాకర్ సిస్టమ్ తెచ్చాం. దీని ద్వారా భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి తమ భూముల రికార్డులు లాక్ చేసుకోవచ్చు. రికార్డ్ లాకింగ్ అనేది రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.



# రాజీకొస్తారా..!

- కొనసాగుతున్న ఉద్రిక్తతలు..
- లెబనాన్‌పై ఆగని ఇజ్రాయిల్ దాడులు
- నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు
- ఏర్పాట్లు జరుగుతున్నాయి: పాకిస్తాన్
- ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు: ట్రంప్
- యుద్ధమా? కాల్పుల విరమణా? ట్రంప్ తేల్చుకోవాలి: ఇరాన్

2 లో

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు ఇస్లామాబాద్ వేదికగా శుక్రవారం జరగనున్నాయి. మరోపక్క లెబనాన్‌పై దాడులు కొనసాగుతున్నాయి. దీనిపై స్పష్టత వచ్చేవరకు హోర్ముజ్ జలసంధిని తెరిచేది లేదని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిజమైన ఒప్పందం జరిగే వరకూ సైన్యం అక్కడే ఉంటుందని తెలిపారు. అయితే హిజ్బొల్లాను నిరాయుధీకరణ చేసేందుకు, ఇరు దేశాల మధ్య "శాంతి సంబంధాలను" నెలకొల్పేందుకు లెబనాన్‌తో ప్రత్యక్ష చర్చలు ప్రారంభించాలని తన మంత్రివర్గాన్ని ఆదేశించినట్టు ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు తెలిపారు.

– వాషింగ్టన్/టెహ్రాన్, సూర్య వాస్తవం

"ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చలు జరపాలని లెబనాన్ పదేపదే అభ్యర్థనలు చేస్తుంది. దీంతో వీలైనంత త్వరగా లెబనాన్‌తో ప్రత్యక్ష చర్చలు ప్రారంభించాలని నేను నిన్న క్యాబినెట్‌ను ఆదేశించాను" అని ఆయన కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ 'అమెరికా కాల్పుల విరమణ లేదా ఇజ్రాయిల్ ద్వారా యుద్ధాన్ని కొనసాగించడమా అనేది తేల్చుకోవాలి' అని అన్నారు. రెండూ సాధ్యం కాదు, లెబనాన్‌పై ఇజ్రాయిల్ మారణకాండను ప్రపంచం చూస్తుందని అరాగ్చీ సోషల్ మీడియా ఎక్స్‌లో గురువారం తెలిపారు. అలాగే ఈ దాడులు కొనసాగితే ఒప్పందం బలహీనపడి, ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదముందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ హెచ్చరించారు.



## కాళేశ్వరం మరమ్మతులు
# వెంటనే చేపట్టండి

- మూడు బ్యారేజీలను వినియోగంలోకి తేవాలి
- పనుల పర్యవేక్షణకు మేడిగడ్డ వద్ద బేస్ క్యాంప్ ఏర్పాటు : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సూర్య వాస్తవం:** కాళేశ్వరంలోని మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మరమ్మతులకు సంబంధించిన ఏజెన్సీలన్నింటినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్లతో టీమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వాల్సి ఉందనీ, ఇందుకోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకుని వీలైనంత త్వరగా పని పూర్తి చేయాలన్నారు. డిసెంబరు వరకు చేయాల్సిన పనులపై పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదన్న ముఖ్యమంత్రి నిధుల విషయంలో ఇబ్బంది కల్గనివ్వమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు ప్రారంభం అయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, సీఎం కార్యదర్శి మానిక్ రాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రశాంతం

- కేరళంలో 78.13, అస్సాంలో 84.42, పుదుచ్చేరిలో 86శాతం - అస్సాంలో ఘర్షణలు : 30మందికి గాయాలు, ఏడుగురు అరెస్టు



**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** కేరళ, అస్సాం రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో చెదురుమదురు ఘటనలు మినహా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూడుచోట్లా భారీ సంఖ్యలో పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలో 86శాతం, అస్సాంలో 84.42శాతం, కేరళలో 78.13శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అస్సాంలో సాయంత్రం ఐదు గంటలకే పోలింగ్ ముగిసినా, కేరళ, పుదుచ్చేరిల్లో మాత్రం ఆరుగంటల వరకు అనుమతించారు. ఆ సమయానికి క్యూలో వున్న వారికి టోకెన్లు ఇచ్చి ఓటు వేసేందుకు అనుమతిచ్చారు.

**అస్సాంలో ఘర్షణలు**

అస్సాంలోని 126 నియోజకవర్గాల్లో పోలింగ్ చెదురుమదురు ఘటనలతో కొనసాగింది. ఈసారి 84శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల కంటే ఇది అధికం. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైనట్లు ఇసి వెల్లడించింది. అస్సాంలో జరిగిన ఘర్షణల్లో 30మంది గాయపడ్డారు. ఏడుగురిని అరెస్టు చేశారు. దిబ్రూఘర్ జిల్లాలోని ఖోవాంగ్‌వద్ద బిజెపి మద్దతుదారులతో జరిగిన ఘర్షణలో అస్సాం జాతీయ పరిషత్ (ఎజెపి)కి చెందిన ముగ్గురు నేతలు గాయపడ్డారు. శ్రీభూమి జిల్లాలో పతార్కండి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోలింగ్ బూత్‌లోకి అక్రమంగా ప్రవేశించి ప్రిసైడింగ్ అధికారితో వాదన పెట్టుకోవడంతో సమస్య మొదలైంది. నకిలీ ఓటర్లు వచ్చి అసలైన వారి ఓట్లు వేసేస్తున్నారని ఆయన వాదించారు. అలాంటిదేమీ

2 లో

### కేరళంలో

కేరళంలోని 140 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ సాఫీగా, సజావుగా సాగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 76శాతం పోలింగ్ నమోదు కాగా, ప్రస్తుత ఎన్నికల్లో అంతకంటే అధికంగానే నమోదైంది. ఈసారి కోయకోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పలువురు మంత్రులు, నటులు సహా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు వేసిన వారు సెల్ఫీ దిగేందుకు వీలుగా ఏర్పాటు చేసిన జెన్‌జీ పోలింగ్ బూత్ అందరినీ ఆకట్టుకుంది. వారికి ఎన్నికల కమిషన్ 'స్వీట్ సర్‌ప్రైజ్' ఇచ్చింది. ప్రతి జిల్లాలో మొదటిసారి ఓటు వేసిన 200మందికి హల్వా పంచింది.

# పిల్లల భవిష్యత్తు కోసం 'సోషల్' కట్టడి

- ముసాయిదా చట్టానికి లోకేష్ ఆదేశం
- 13ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం!
- విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- ఆస్ట్రేలియా, సింగపూర్ తరహా విధానాలపై అధ్యయనం
- డిజిలాకర్ ఏజ్ టోకెన్లతో వయసు నిర్ధారణ

చిన్నపిల్లల సృజనాత్మకత దెబ్బతినకుండా, వారిని సోషల్ మీడియా దుష్ప్రభావాల నుంచి రక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. 13 ఏళ్లలోపు బాలలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా కఠిన చట్టం రూపొందించాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు.

– అమరావతి, సూర్య వాస్తవం



2 లో

**ప్రపంచస్థాయి విధానాలపై అధ్యయనం**

ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రుల బృందం, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో లోకేష్ పలు కీలక సూచనలు చేశారు. చిన్నపిల్లలను సున్నితమైన కంటెంట్ (హానికరమైన కంటెంట్) నుంచి రక్షించేందుకు ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. 13 నుంచి 16 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలకు కేవలం వారి వయసుకు తగిన కంటెంట్ మాత్రమే అందుబాటులో



## తిరుపతిలో 10అంతస్తుల్లో బస్ స్టాండ్

**తిరుపతి, ఏప్రిల్ 9:** తిరుపతికి శ్రీవారి దర్శనం కోసం నిత్యం భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఈ మేకు భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు నగరంలో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ స్థానంలో ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు రూ.470 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణాన్ని ఈపీసీ విధానంలో నిర్మించాలని అధికారులు నివేదికను పంపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతిలో మౌలిక వసతుల్ని మరింత మెరుగుపరిచేందుకు సిద్ధమైంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు తిరుపతికి వస్తుంటారు. ఈ క్రమంలో తిరుపతిలో మరిన్ని మౌలిక వసతుల్ని కల్పించే దిశగా ప్రణాళిక రూపొందించింది. తిరుపతిలో ప్రస్తుతం ఉన్న మెయిన్ బస్టాండ్ స్థానంలో కొత్తగా ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్ నిర్మించాలని నిర్ణయం తీసుకోగా.. తాజాగా దీనికి సంబంధించి కీలక ముందడుగు వేసింది. తిరుపతి ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్‌కు ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో నిర్మించాలని తేల్చారు.తిరుపతిలో ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీకి చెందిన బస్టాండ్ స్థలంలో.. ఎన్‌హెచ్ఎల్ఎంఎల్ (నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్) బస్ టెర్మినల్‌ను రూ.470 కోట్ల అంచనాతో ప్లాన్ చేశారు. ఈ టెర్మినల్ నిర్మాణానికి సంబంధించి మూడు విధానాలను (బీవోటీ, హామ్, ఈపీసీ) అధ్యయనం చేశారు. వాటిలో ఈపీసీ బావుంటుందని ప్రభుత్వానికి ప్రతిపాదనల్ని కూడా పంపారు. తిరుపతి బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్, తిరుమల, ఆ చుట్టుపక్కల ఉన్న ఆలయాలకు వెళ్లే భక్తులకు ఈ టెర్మినల్ కీలకంగా మారింది.. అందుకే దీనికి ఇంటర్ మోడల్‌గా పేరు పెట్టారు. ఇంటర్ మోడల్ బస్ టెర్మినల్ డీపీఆర్ తయారు చేసేందుకు రైట్స్ (రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనమిక్ సర్వీస్ లిమిటెడ్)ను సలహా సంస్థగా నియమించారు.ప్రస్తుతం ఉన్న తిరుపతి బస్టాండ్, డిపో కలిపి మొత్తం 13.18 ఎకరాల్లో ఉంది. ఇందులో 7.11 ఎకరాల్లో ఈ బస్ టెర్మినల్ ప్లాన్ చేశారు. రోడ్డు పక్కన ఉన్న 4.29 ఎకరాలను కమర్షియల్‌గా అభివృద్ధి చేయనున్నారు.99 సెంట్ల భూమిని రోడ్డు కోసం, 79 సెంట్ల భూవిని ఫ్లై ఓవర్ కోసం నిర్మించనున్నారు. బస్ టెర్మినల్‌లో పార్కింగ్ కోసం సెల్లార్‌లో రెండు అంతస్తులు ప్లాన్ చేశారు. ఇలా ఆయ సదుపాయాల కోసం భూమిని కేటాయించారు. ప్రస్తుత ప్లాన్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం టెర్మినల్‌కు కేటాయిస్తారు. మొత్తం 98 ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం.. టెర్మినల్ ప్రాంగణంలో మరో 50 బస్సులు నిలిపేందుకు వీలుగా స్థలం కేటాయించనున్నారు.టెర్మినల్ గ్రౌండ్ ఫ్లోర్ పైన 10 అంతస్తులు నిర్మించి కమర్షియల్ (హోటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలకు, మిగిలిన షాపులకు) కేటాయిస్తారు. అంతేకాదు టెర్మినల్‌లోని పదో ఫ్లోర్‌లో హెలీప్యాడ్ నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ టెర్మినల్ నుంచి బస్టాండ్, రైల్వే స్టేషన్‌ను కనెక్ట్ చేసేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇటీవల అధికారులు ఈ ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నవారితో అధికారులు మాట్లాడారు.. వారి నుంచి అభిప్రాయాలసేకరించి పభుత్వానికి నివేదిక పంపించనున్నారు. కమర్షియల్‌గా కేటాయించబోయే వాటితో లాభాల పరిస్థితి.. ఆర్టీసీకి ఎంత ఇస్తారు, ఒప్పందం ఎన్నేళ్లు అనే అంశాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న బస్టాండ్‌ను మరో చోటికి తరలిస్తే 5 ఎకరాల భూమి, డిపో కోసం మరో ఐదు ఎకరాలు తాత్కాలికంగా కేటాయించాలని ఆర్టీసీ జిల్లా కలెక్టర్‌ను కోరింది.

## కర్నూలులోనే మూడు ప్రధానా కార్యాలయాలు

**కర్నూలు, ఏప్రిల్ 9:** కర్నూలులోని రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ అమరావతికి తరలించాలని దాఖలైన పిల్ ను హైకోర్టు కొట్టేసింది. వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కోర్టుకు లాయర్ తెలిపారు. మరోవైపు లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను కూడా కర్నూలులోనే కొనసాగిస్తామని ప్రభుత్వం తెలిపింది. 2021లో కార్యాలయాల తరలింపు పిల్‌లు దాఖలయ్యాయి. తాజాగా ప్రభుత్వ క్లారిటీ ఇవ్వడంతో ఈ మూడు ముఖ్యమైన కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగనున్నాయి.కర్నూలులోనే వక్ఫ్ ట్రైబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలలో ఉన్న వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రైబ్యునల్ మినహా వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారుపరిపాలనా సౌలభ్యం కోసం ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరఫు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రైబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది.. షిబ్లీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం కొట్టేసింది.అంతేకాదు కర్నూలు నుంచి అమరావతికి హెచ్ఆర్సీ, లోకాయుక్తలను తరలించాలని 2021లో హైకోర్టులో పిల్‌లు దాఖలయ్యాయి. ఈ క్రమంలో తాజాగా కర్నూలులో ఉన్న మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ), లోకాయుక్త అంశంపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ రెండు కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తరఫున లాయర్ కోర్టుకు తెలిపారు.

# రాజీకొస్తారా..!

మొదటి_పేజీ_తరువాయి

అయితే ఇజ్రాయిల్ బరితెగింపు తీవ్ర ప్రభావం చూపుతుందని అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఇరకాటంలో పాకిస్తాన్ ప్రధాని షరీఫ్..**

కాల్పుల విరమణలో కీలకంగా వ్యవహరించామని ప్రచారం చేసుకుంటున్న పాకిస్తాన్ ఇజ్రాయిల్ దాడులతో ఇరకాటంలో పడింది. ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటించిన అనంతరం పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, తమ మిత్రదేశాలతో కలిసి, లెబనాన్, ఇతర ప్రాంతాలతో సహా అన్ని చోట్లా తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది." అని ప్రధాన మధ్యవర్తిగా వ్యవహరించిన ఆయన ఎక్స్‌లో తెలిపారు. అయితే దీనిపై అమెరికా, ఇజ్రాయిల్ భిన్నమైన వాదనలను వినిపిస్తున్నాయి. ఇస్లామాబాద్‌లో ఇరాన్‌తో శనివారం జరిగే చర్చలకు అమెరికా నుండి అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ హాజరు కానున్నారు. శుక్రవారం హంగరీలోని బుడాపెస్ట్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, "యుద్ధ విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా ఉందని ఇరాన్ అనుకుంటుంది, కానీ అది నిజం కాదు" అని అన్నారు. దీంతో చర్చల్లో లెబనాన్‌పై దాడుల అంశం చేర్చాలా? వద్దా ? అనే సందిగ్ధం నెలకొంది. అంతేకాకుంగా పాక్‌లోని ఇరాన్ రాయబారి ఇస్లామాబాద్ చర్చలకు తమ దేశం నుంచి ప్రతినిధులు ఈ రాత్రికే చేరుకుంటారని ఎక్స్‌లో ప్రకటించి అనంతరం దాన్ని తొలగించారు. దీంతో అనేక చర్చలు జరుగుతాయా? లేదా? అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

**ఖండించిన పలు దేశాలు**

"లెబనాన్ సార్వభౌమత్వాన్ని, భద్రతను ఉల్లంఘించకూడదు. పౌరుల ప్రాణాలకు, ఆస్తులకు భద్రతకు హామీ ఇవ్వాలి," అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. సంయమనం పాటించాలని, "ప్రాంతీయ పరిస్థితిని చల్లార్చాలని" బీజింగ్ కోరుకుంటుందని ఆమె తెలిపారు. అలాగే రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఇరాన్ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారని. ఈ ఒప్పందాలకు ప్రాంతీయ కోణం ఉందని, ప్రత్యేకించి ఇవి లెబనాన్‌కు వర్తిస్తాయని మాస్కో గట్టిగా విశ్వసిస్తోందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇజ్రాయిల్ దాడులపై యూరోపియన్ యూనియన్ అగ్రశ్రేణి దౌత్యవేత్త కాజా కల్లాస్ మాట్లాడుతూ, "ఇజ్రాయిల్ చర్యలు అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఇరాన్ కాల్పుల విరమణ లెబనాన్‌కు కూడా వర్తించాలి" అని అన్నారు. అలాగే బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి యెవెట్ కూపర్, లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు "తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయని", అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణను అస్థిరపరిచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. "లెబనాన్‌ను కాల్పుల విరమణలో చేర్చాలని మేము కోరుకుంటున్నాము, లేకపోతే అది మొత్తం ప్రాంతాన్ని అస్థిరపరుస్తుంది" అని ఆమె అన్నారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్–నోయెల్ బారోట్, లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులను "ఆమోదయోగ్యం కాదు" అని ఖండించారు. ఈ దాడులు అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణను బలహీనపరుస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఇజ్రాయిల్ సైన్యం బీరుట్‌లో హిజ్బుల్లా చీఫ్ నయీం ఖాస్సేంకు సన్నిహిత సలహాదారు, మేనల్లుడు అలీ యూసుఫ్ హర్షిని హతమార్చినట్టు ప్రకటించింది.

**ఒప్పందం కుదిరే వరకు సైన్యం అక్కడే: ట్రంప్**

ఇరాన్‌కు సమీపంలో మోహరించిన అమెరికా బలగాలు "నిజమైన ఒప్పందం" కుదిరే వరకు అక్కడే ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ "అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది, అదనపు మందుగుండు సామగ్రి, ఆయుధాలు, ఇప్పటికే గణనీయంగా బలహీనపడిన శత్రువును నాశనం చేయడానికి అవసరమైన ప్రతిదీ, నిజమైన ఒప్పందం పూర్తిగా పాటించే వరకు ఇరాన్ లోపల, చుట్టూ మోహరించి ఉంటాయి" అని పేర్కొన్నారు. ఒప్పందం విఫలమయ్యే అవకాశం "చాలా తక్కువ" అని ఆయన చెప్పినప్పటికీ, ఒప్పందం కుదరకపోతే "పెద్ద, మెరుగైన, బలమైన" దాడులకు తిరిగి వెళ్తామని ట్రంప్ హెచ్చరించారు. "ఈలోగా మన గొప్ప సైన్యం లోడ్ అవుతోంది, విశ్రాంతి తీసుకుంటోంది, నిజానికి, దాని తదుపరి విజయం కోసం ఎదురుచూస్తోంది!" అని ఆయన వెల్లడించారు.

**కాల్పుల విరమణలో లెబనాన్ ఉందా? లేదా?: లెబనాన్ ప్రధాని**

ఇరాన్ యుద్ధ విరమణలో లెబనాన్ ఉందో? లేదో? తేల్చాలని లెబనీస్ ప్రధాన మంత్రి నవాఫ్ సలాం పాకిస్తాన్ ప్రధానిని కోరారు. ఈ మేరకు ఆయన కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆయన షెహబాజ్ షరీఫ్‌కు ఫోన్ చేసి, కాల్పుల విరమణను సాధించడంలో ఇస్లామాబాద్ చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారని, "నిన్న జరిగిన ఇజ్రాయిల్ దాడులు పునరావృతం కాకుండా నిరోధించడానికి, కాల్పుల విరమణలో లెబనాన్ కూడా చేర్చాలని" కోరారని తెలిపింది.

## పిల్లల భవిష్యత్తు కోసం 'సోషల్' కట్టడి

ఉండేలా విధివిధానాలు రూపొందించాలన్నారు.

**ఏజ్ టోకెన్లు- డిజిలాకర్ అనుసంధానం**

వయసు నిర్ధారణ కోసం 'డిజిలాకర్'తో కూడిన 'ఏజ్ టోకెన్ల' వినియోగంపై అధ్యయనం చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్–46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రాష్ట్రవ్యాప్త అవగాహన కార్యక్రమాలు**

చట్టంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. 'నో బ్యాగ్ డే' రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పీటీఏ (ఘతీవత్–ఱమఘఎష్ట్రవతీ ఫాంంశీఎఱఘఅశీఅ) సమావేశాల్లో తల్లిదండ్రులకు సోషల్ మీడియా దుష్ప్రభావాల గురించి వివరిస్తామని లోకేష్ ప్రకటించారు. మహిళా భద్రతపై స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు.

**టెక్ దిగ్గజాల మద్దతు**

ఈ సమావేశంలో మెటా, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), షేర్ చాట్ వంటి ప్రముఖ సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చొరవకు తమ పూర్తి సహకారం ఉంటుందని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతం

మొదటి_పేజీ_తరువాయి



లేదని ప్రిసైడింగ్ అధికారి అనడంతో అభ్యర్థి ఇవిఎంను విరగ్గొట్టారు. దాంతో బిజెపి, కాంగ్రెస్ మద్దతుదారుల మధ్య ఘర్షణ మొదలైంది.

**ఎన్నికల అధికారి మృతి**

అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో ఎన్నికల అధికారి దేబెన్ హోరో (45) మరణించి వుండగా కనుగొన్నారు. ఆయన మరణానికి కారణమేంటో ఇంకా నిర్ధారించలేదు. నాదార్ నియోజకవర్గంలో రెండో పోలింగ్ అధికారిగా ఆయనను నియమించారు. గురువారం ఉదయం ఆయన మంచంపై స్పృహ లేకుండా పడి వుండగా చూశారు. వెంటనే అంబులెన్సులో ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఆయన మరణించారని అధికారులు తెలిపారు.

**పోలింగ్‌బూత్‌లో వీడియో: ఎఫ్ఐఆర్ నమోదు**

పోలింగ్ బూత్‌లోకి ఫోన్లు నిషిద్ధం. కేంద్రంలోకి వెళ్లేముందు ఫోన్లు, బ్యాగ్‌లు సహా అన్ని వస్తువులను ఇచ్చి లోపలకు వెళ్లాలని ఇసి స్పష్టంగా పేర్కొంది. అస్సాంలోని కర్బి అనగ్లాంగ్ జిల్లా యంత్రాంగం గురువారం ఇందుకు సంబంధించి ఫోలీసు ఫిర్యాదు చేసింది. ఒక పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ప్రక్రియను చూపిస్తున్నట్లుగా వున్న వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిందని అధికారులు తెలిపారు. దిఫూ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్‌లో తీసిన వీడియోగా భావిస్తున్నారు. వెంటనే దీనిపై విచారణకు ఆదేశించామని చెప్పారు. ప్రజా ప్రాతినిధ్యచట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేశారు.

**పుదుచ్చేరిలో**

పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ స్థానాల్లోనూ భారీగా పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలో ఇంత భారీ స్థాయిలో (86శాతం) ఓటింగ్ నమోదవడం 2006 తర్వాత ఇదే తొలిసారి. వివిప్యాట్ యంత్రంలోని బ్యాటరీ నుండి పొగ వస్తుండడంతో కరైకల్‌లో ఒక పోలింగ్ బూత్‌లో కాసేపు పోలింగ్ ఆగింది. ఆ బ్యాటరీని మార్చి కొత్తది పెట్టిన తర్వాత పోలింగ్‌ను పునరుద్ధరించారు.

**బిజెపి, కాంగ్రెస్ ఘర్షణలు**

మన్నాదిపేట్ అసెంబ్లీ నియోజకవర్గంలో తిరుక్కనూన్ పోలింగ్‌స్టేషన్‌కు సమీపంలో బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. పోలింగ్ స్టేషన్లకు సమీపంలో ప్రచారం చేస్తున్నారంటూ పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థితో బిజెపి నేత, హోం మంత్రి గొడవ పడ్డారు. దాంతో ప్రజలను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేశారు.

**యానాంలో 89శాతం పోలింగ్ నమోదు**

యానాం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం స్వల్ప సంఘటనలు మినహా ప్రశాంతంగా సాగింది. అక్కడక్కడా ఎన్ఆర్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి.

## కవిత, షర్మిలకు బంగారం వంటి అవకాశాలు

**హైదరాబాద్, ఏప్రిల్9:** రాజకీయాల్లో అవకాశాలు రావాలి. కాలం కలిసొస్తే మంత్రి పదవి కూడా చేపట్టకుండా కనీసం ఎమ్మెల్యే కూడా కాకుండా ముఖ్యమంత్రి అయిపోవచ్చు. ఎంపీ కాకుండానే ప్రధాని పదవిలో కూర్చోవచ్చు. ఇవన్నీ ఈ దేశంలో జరిగాయి. ఇక తెలుగు రాజకీయాల్లో చూస్తే ఇప్పటిదాకా పురుషాధిపత్యం సాగుతోంది. మహిళా రాజకీయ నాయకురాళ్ళు ఉన్నారు కానీ వారు ద్వితీయ స్థానాలకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు ప్రముఖ రాజకీయ కుటుంబాల నుంచి వచ్చిన వైఎస్ షర్మిల, కల్వకుంట్ల కవిత ఇద్దరూ తమ రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ఈ ఇద్దరూ సొంత కుటుంబాలను వ్యతిరేకిస్తూ సొంత రాజకీయం చేస్తున్నారు. ఇందులో షర్మిల అయితే తెలంగాణాలో వైఎస్సార్ టీపీని స్థాపించి కొన్నాళ్ళు అక్కడ రాజకీయం చేశారు. చివరికి ఆ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి 2024 ఎన్నికల ముందు ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయ్యారు. ఆమె తానుగా గెలవకపోయినా వైసీపీని ఓడించారు. దాంతో పాటు వైసీపీకి రాయలసీమలో పెద్ద దెబ్బ తగిలి ఏకంగా విపక్ష స్థానానికి సైతం సరిపడా సీట్లు దక్కకుండా 11 సీట్లకే పరిమితమై చతికిలపడింది. ఇక ఏపీ కాంగ్రెస్ కి ఆమె ప్రెసిడెంట్ గా తనదైన శైలిలో పనిచేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ దే కావడం దాని అధినేత జగన్ కావడంతో వైఎస్సార్ వారసురాలిగా షర్మిలను పీసీసీ పీఠం మీద ఉంచితే ఎంతో కొంత కాంగ్రెస్ కి ఓటు బ్యాంక్ దక్కుతుందన్న ఆలోచనలో కాంగ్రెస్ పెద్దలు జాతీయ స్థాయిలో ఆలోచిస్తున్నారు అని అంటున్నారు.ఈ క్రమంలో ఏపీలో అదనంగా మరో యాభై శాతం సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అంతే కాదు మొత్తం సీట్లలో మూడవ వంతు మహిళలకు రిజర్వేషన్ అంటున్నారు. అంటే ఏపీలో 263 సీట్లు పెరిగితే అందులో 88 సీట్ల దాకా విమెన్ రిజర్వేషన్ కిందకు వస్తుంది. ఈ సీట్లలో పోటీ చేయడానికి మహిళా నాయకురాళ్ళు రెడీగా ఉండాల్సిందే. ఇప్పటికే కీలకమైన స్థానాల్లో ఉన్న వారికి ఈ సీట్ల పెరుగుదల రిజర్వేషన్లు అన్నవి అతి పెద్ద బూస్టింగ్ గా అని చెబుతున్నారు. మరీ ముఖ్యంగా కడప జిల్లాలో పది సీట్లు పదిహేను అవుతాయని అంటున్నారు. అయిదు సీట్లు మహిళలకు దక్కుతాయి. కడప అంటే వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోట. 2024 లో కడప ఎంపీ సీటుకు షర్మిల పోటీ చేశారు. లక్షన్నర ఓట్లు తెచ్చుకున్నారు. ఇపుడు పెద్ద నియోజకవర్గాలు చిన్నవిగా మారితే మహిళా రిజర్వేషన్లు అయితే షర్మిలకు కుటుంబ నేపథ్యం, రాజకీయంగా పరిస్థితులు అనుకూలించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

# 2027మార్చికి 1.12కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ

మొదటి_పేజీ_తరువాయి

**లక్షలాది ఎకరాలకు విముక్తి**

"1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం. అలాగే ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించేందుకు 2019లోనే ఆర్డినెన్స్ తెచ్చాం. 2016కు ముందు ఏదైనా ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయం దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు వరంగా మారనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని... నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది. 22–ఏ నిషేధిత భూముల జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నాం. గత ప్రభుత్వంలో 14 లక్షల ఎకరాల పట్టా భూముల్ని 22ఏలో పెడితే గుర్తించాం. 22ఏపై కలెక్టర్ అధికారాలు వికేంద్రీకరిస్తున్నాం. జేసీ, ఆర్డీవోలకు కొన్ని అధికారాలు బదలాయించాలని నిర్ణయించాం. దీంతో సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి. వెబ్‌ల్యాండ్ తప్పులు సుమోటోగా సరిదిద్దేలా ఆర్డీవోలు, తహశీల్దారులకు అధికారం ఇస్తాం. ఇప్పటికి 13.59 లక్షల ఎకరాల భూమి ఫ్రీహోల్డ్ కింద ఉంది. ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాల భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తాం. నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేస్తున్నాం. భూ వినియోగ మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్ల సేవలను త్వరలో ప్రారంభిస్తున్నాం. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9 లక్షల భూ లావాదేవీలు ఆటో–మ్యూటేషన్ చేశాం. సేల్, బహుమానం, పార్టీషన్ డీడ్స్‌లో 100 శాతం ఆటో–మ్యూటేషన్ తీసుకొచ్చాం. పట్టణ ప్రాంతంలోని ఆస్తులను కూడా ఆటోమ్యూటేషన్‌లోకి తీసుకువచ్చాం. ఇకపై పాస్‌బుక్ కోసం అధికారులు చుట్టూ, కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం ఉండకూడదు. ఆస్తి అమ్మితే నేరుగా మీ ఇంటికే పాస్ బుక్ వస్తుంది. ఆటోమ్యుటేషన్ తో పాటు, పాస్ బుక్ కూడా ప్రింట్ చేసి నేరుగా యజమానికి ఇంటికి అధికారులు పంపాలి. వారసత్వంగా వస్తున్న భూముల విషయంలోనూ సంస్కరణలు తెచ్చాం. రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100, రూ.10 లక్షల పైబడి ఆస్తులకు రూ.1,000తోనే రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం తెచ్చాం. రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి ఎదురు చూడకుండా స్లాట్ బుకింగ్ విధానం తెచ్చాం. ప్రభుత్వం కంటిన్యూ అయి ఉంటే ఇలాంటివన్ని ఎప్పుడో అమల్లోకి వచ్చేవి. కుటుంబ సభ్యులతో ఆస్తి వివాదాల విషయంలో పంతాలకు పోవద్దు. కన్నతల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి ఆదర్శం కాదు. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి. పొలం గట్లు దగ్గర ఒక సెంటు కోసం కొట్లాడుకుని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతుంటారు. కక్షలకు దూరంగా ఉండి గౌరవంగా బ్రతుకుదాం. భూ వివాదాలు ఉండే గ్రామాలను కలెక్టర్లు గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి." అని సీఎం చంద్రబాబు సూచించారు

**అమరావతికి రూ.2 లక్షల కోట్లంటూ తప్పుడు ప్రచారం**

"అమరావతి పేరు పలకడం కూడా ఇష్టం లేని వారికి పాలించే అర్హత ఎక్కడిది..? జగన్ లాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదు. మొన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు మావిగన్ అంటున్నారు. విజయవాడ, గుంటూరు సమీపంలో రాజధాని కట్టేందుకు నేను ఇచ్చిన పిలుపుతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమి స్వచ్ఛందంగా ఇచ్చారు. దేవతల రాజధాని అమరావతి. ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అన్ని ప్రార్థనాలయాల్లో పవిత్రమైన నీరు, మట్టి తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశాం. హైకోర్టు, సుప్రీంకోర్టు అమరావతికి మద్దతుగా నిలిచాయి. 2019కి ముందు బాబాయిని చంపి ఆ నేరాన్ని నాపై వేశాడు. నా చేతిలో కత్తి పెట్టి సాక్షి పత్రికలో తప్పుడు కథనం రాశారు. అమరావతిపై కక్ష గట్టి రైతుల త్యాగాలకు విలువ లేకుండా చేశారు. అమరావతి నిర్మాణానికి రూ.2 లక్షలు ఖర్చు అని అసత్య ప్రచారం చేస్తున్నాడు. అమరావతి పేరు చెప్పడానికి కూడా ఇష్టపడని వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదు. మహిళా రైతులను ఇబ్బందులు పెట్టారు. మహిళలు స్నానాలు చేస్తుంటే డ్రోన్ లతో చిత్రీకరించారు. వారిని జట్టు పట్టుకుని బయటకు లాగారు. లాఠీలతో కొట్టారు. న్యాయస్థానం టూ దేవస్థానం కార్యక్రమం చేపడితే రోడ్డుపై భోజనం చేయనివ్వకుండా హింసించారు. అమరావతి నుంచి అరసవిల్లి వెళ్లాలంటే వారిపై దౌర్జన్యం చేశారు. మహిళల గురించి, నా భార్య గురించి వ్యక్తిగత దూషణలు చేశారు. గత ఐదేళ్లలో మహిళలను వాళ్లకు మహిళల గౌరవం గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమరావతి మహిళలు వీరోచితంగా పోరాడారు. చివరకు న్యాయం గెలిచింది. అమరావతి అజరామరం. అమరావతే ఏపీ రాజధాని అని రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లుకు 49 రాజకీయ పార్టీలు సపోర్ట్ చేస్తే ఒకే ఒక్క సైకో పార్టీ సపోర్ట్ చేయలేదు."అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**అధికారంలో విధ్వంసం...లేకపోతే బెదిరింపులు**

"నాడు ఐదేళ్లు అధికారంలో ఉండి విధ్వంసం సృష్టించారు...అధికారం పోయాక బెదిరిస్తున్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడికి యత్నించారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక విచారణలు చేసి అందర్నీ పట్టుకొస్తానని బెదిరిస్తున్నాడు. సాక్షి పత్రికలో రాసిన రాతలు, మహిళలపై చేసిన వ్యక్తిత్వ హననం మరిచిపోయారా? రాజకీయ పార్టీ లేకపోతే జగన్ ఇంట్లో నుంచి బయటకు రాగలరా..? రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని కుట్ర చేస్తున్నారు. నాది న్యాయబద్ధ పాలన. ప్రజాస్వామ్యాన్ని కాపాడతాను. ప్రజలకు ఇబ్బందులు వస్తే నా ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడాను. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జగన్ రెడ్డి అప్పుడప్పుడు రాష్ట్రానికి వచ్చి బెదిరించి పారిపోతాడు. ఇలాంటి నేతలు మనకు అవసరమా..? 50 మందిని పోగేసుకొచ్చి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులను అరెస్ట్ చేయడం నాకు పెద్ద కష్టం కాదు. కానీ నేను చట్ట ప్రకారమే వెళతాను. ఏ తప్పు చేయని నన్ను నోటీస్ కూడా ఇవ్వకుండా జైల్లో పెట్టాడు. ఇలాంటి నేతలను ప్రోత్సహిస్తే ఎవరికీ రక్షణ ఉండదు. భవిష్యత్ ఉండదు. మనందరి జీవితాలు బాగుండాలంటే ఇలాంటి వ్యక్తులను మర్చిపోవాలి. ఏమారితే రాష్ట్రానికి నష్టం జరుగుతుంది."అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సూర్యలంక బీచ్‌ను మినీ గోవాగా అభివృద్ధి**

"ప్రతీ వ్యక్తికి సంక్షేమం, అభివృద్ధి ఎలా అందుతోంది, అధికారులు ప్రజలతో ఎలా వ్యవహరిస్తున్నారో సమాచారం తెప్పిస్తున్నాం. ప్రజలకు సేవకులుగా పని చేస్తున్నాం. కుల, మత, ప్రాంతాల వారీగా రాజకీయాలు చేస్తే అభివృద్ధి ఉండదు. గత ఐదేళ్లూ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజానికి విస్తృత అవకాశాలు ఉన్నాయి. బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను మరో గోవాగా తయారుచేస్తాం. ఈ ప్రాంతంలో టూరిజాన్ని ప్రోత్సహించడం వల్ల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఇక్కడి ప్రజల ఆదాయం పెంచడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సముద్రపు నాచు సీవీడ్ ద్వారా మత్స్యకారులు స్థానికులకు అదనపు ఆదాయం వస్తుంది. మత్స్యకారుల జీవనోపాధికి నష్టం రాకూడదు. మన సముద్ర జలాలపై మత్స్యకారులదే



హక్కు. ఇతర ప్రాంతాల జాలర్లు వస్తే ఉపేక్షించేది లేదు. గత ప్రభుత్వంలో 217 జీవో ద్వారా స్థానిక నీటి వనరుల్లో చేపల పెంపకానికి మత్స్యకారులను దూరం చేశారు. మేం అధికారంలోకి వచ్చాక దానిని రద్దు చేసి మత్స్యకారుల జీవనానికి సహకరించాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి హామీలు**

"రాష్ట్రం బాగుండాలంటే కూటమి ప్రభుత్వం సుధీర్ఘంగా అధికారంలో ఉండాలి. త్వరలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు అంతా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. నేను ఉద్యోగులకు అండగా ఉంటాను. వేమూరు నియోజకవర్గంలో తుంగభద్ర డ్రెయిన్‌పై బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నాం. కొల్లూరు ఫ్రీ రోడ్డుపై హెచ్ ఎల్ బీ నిర్మాణానికి రూ.15 కోట్లు కేటాయిస్తాం. భట్టిప్రోలు, పెసలకం రోడ్డుపై కల్వర్టు నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేస్తాం. రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. లంక గ్రామాలు కోతకు గురికాండా చర్యలు తీసుకుంటాం. అలాగే వేమూరులో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తున్నాం. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పీ4 కింద రోడ్డు నిర్మాణానికి యాజలి గ్రామానికి చెందిన సత్యనారాయణ రాజు రూ.కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, నరేంద్ర వర్మ, సీఎస్ సాయి ప్రసాద్, ఎంపీ కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# సంపాదకీయం



## మతమా... విశ్వాసమా....


దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తున్న శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశంపై సుప్రీంకోర్టులో కీలక విచారణ కొనసాగుతోంది.'శబరిమలలో స్త్రీల ప్రవేశం' అంశంపై జరుగుతున్న విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని పేర్కొంది.న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదు. కాబట్టి న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవు' అన్న కేంద్ర ప్రభుత్వ వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం శబరిమల కేసును విచారణ చేస్తోంది. ఈ ధర్మాసనంలో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్ ప్రసన్న బి.వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది కేరళలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ విచారణ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ధర్మాసనంలో జస్టిస్‌లు బీవీ నాగరత్నం, ఎంఎం సుందరేష్, అహసానుద్దీన్ అమానుల్లా సహా తొమ్మిది మంది న్యాయమూర్తులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు బలంగా వినిపించారు. శబరిమల ఆలయానికి సంబంధించి మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలు పూర్తిగా మతపరమైన విశ్వాసాలకు సంబంధించినవని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 25వ అధికరణం కల్పించిన మత స్వేచ్ఛను ప్రస్తావిస్తూ మతపరమైన ఆచారాలు ప్రజలకు భావాలకు, నైతికత, ఆరోగ్యం, వంటి అంశాలకు భంగం కలిగించినప్పుడు మాత్రమే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని ఆయన వాదించారు. మతపరమైన గ్రంథాలను అర్థం చేసుకోవడం, అవి ఏవీ నిర్దేశిస్తున్నయో నిర్ణయించడం న్యాయసమీక్ష పరిధిలోకి రాదని, దీనికి ఆధ్యాత్మిక మతపరమైన ఆచారం అనేది నిర్ణయించడానికి న్యాయస్థానాలు ప్రయత్నించడం సరైనది కాదని ఆయన వాదించారు. కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, "ఒక ఆచారం మూఢనమ్మకమని కోర్టు ఎలా నిర్ణయిస్తుంది. ఒక వేళ అది మూఢనమ్మకమని భావించినప్పటికీ, దానిని నిర్ధరించాల్సింది కోర్టు కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(2)(బి) ప్రకారం చట్టసభలు (లెజిస్లేచర్) మాత్రమే సంస్కరణ (రిఫార్మ్ లా) చట్టాలను తీసుకురావాల్సి ఉంటుంది. ఎలా అంటే, ఒక నిర్దిష్ట ఆచారం మూఢనమ్మకం అని, దానికి సంస్కరణ అవసరమని శాసనసభలు చెప్పవచ్చు. చేతబడి లాంటి ఆచారాలను నిరోధించడానికి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు.2018 నాటి శబరిమల తీర్పులో మహిళల ప్రవేశానికి అస్పృశ్యత కిందకు వస్తుందని అప్పటి ధర్మాసనం చేసిన వ్యాఖ్యలపై తుషార్ మెహతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ, ఒక మహిళను నెలలో మూడు రోజులు అంటరాని వ్యక్తిగా చూసి, నాలుగో రోజు ఆమె అస్పృశ్యరాలు కాదని చెప్పడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. అయితే మెహతా దీనికి సమాధానం ఇస్తూ శబరిమల విషయంలో ఆంక్షలు కేవలం వయసు ఆధారంగానే ఉన్నాయని, ఇది రుతక్రమంతో ముడిపడి లేదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ఇతర అయ్యప్పస్వామి దేవాలయాల్లో ఇన్ని వయసుల మహిళలకు ప్రవేశం ఉందని, శబరిమల విషయంలో ఉన్న ఆంక్షలు ఒక ప్రత్యేక సందర్భం అని ఆయన వివరించారు. ఒక వేళ ఏదైనా అశాస్త్రీయమైన ఆచారం ఉంటే, దానిని పరిష్కరించే బాధ్యత శాసనసభలకే ఉంటుందని కేంద్రం వాదించింది. దీనిపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ, న్యాయస్థానాలు సైన్స్ రంగంలో నిపుణులు కాకపోయినప్పటికీ, ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం నిపుణులు అభిప్రాయాలను సమీక్షించే అధికారం కోర్టులకు ఉంటుందని పేర్కొన్నారు. ఒక సామాజిక రుగ్మతను మతపరమైన ఆచారంగా ముద్రవేసినప్పుడు అది నిజంగా మతపరమైన అచారామా లేక సామాజిక దురాచారమా అని చెప్పే హక్కు కోర్టుకు ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతీయ సమాజం మహిళలను ఎప్పుడూ గౌరప్రదమైన స్థానంలో ఉంచిందని, మనం దేవతలను పూజిస్తామని మెహతా ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రపతి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వరకు మహిళలు అత్యున్నత పదవులను అలంకరించారని, కాబట్టి ఇక్కడ పితృస్వామ్య భావజాలాన్ని ఆపాదించవద్దని ఆయన కోరారు. 2018 సెప్టెంబర్?లో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మహిళ ప్రవేశంపై నిషేధం ఉండడం రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొంది. ఆ తర్వాత 2019 నవంబర్ 14న అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది.ఈ విచారణలో సుప్రీంకోర్టు కేవలం శబరిమల తీర్పు మెరిట్‌లను మాత్రమే కాకుండా, మతపరమైన స్థలాల్లో మహిళలపై వివక్షకు సంబంధించి రూపొందించిన ఏడు కీలక ప్రశ్నలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేసింది.




# అనంతపురం జిల్లాలో 'స్టాప్ మైనర్ డ్రైవింగ్'

- 98 కేసులు నమోదు...
భారీగా ఫైన్లు విధింపు...
97 వాహనాలు సీజ్
- తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా " స్టాప్ మైనర్ డ్రైవింగ్ " నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భా గంగా... జిల్లా కేంద్రం మరియు అన్ని మున్సిపల్ పట్ట ణాలు, మండల కేంద్రాలతో పాటు ప్రధాన రహదారులు, పాఠశాలలు మరియు కాలేజీల పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాలను నడుపుతున్న మైనర్లను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.మోటార్ వాహనాల చట్టం ప్రకారం మైనర్ వయస్సు ఉన్న వారు వాహనాలు నడపడం నేరమని, అలాంటి సందర్భాల్లో వాహనం యజమానిపై కూడా కేసులు నమోదు చేయబడతాయని అధికారులు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 98 కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలతో పాటు 97 వాహనాలు సీజ్ చేశారు.జిల్లా ఎస్పీ తల్లిదండ్రులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ... తమ పిల్లలకు వాహ నాలు ఇవ్వకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రతకు సహక రించాలని కోరారు. మైనర్లు డ్రైవ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారముందని, చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ మరింత కాలం కొనసాగుతుందని... జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.









# కవిత, షర్మిలకు బంగారం వంటి అవకాశాలు



**హైదరాబాద్ - సూర్య వాస్తవం :** రాజకీయాల్లో అవకాశాలు రావాలి. కాలం కలిసొస్తే మంత్రి పదవి కూడా చేపట్టకుండా కనీసం ఎమ్మెల్యే కూడా కాకుండా ముఖ్యమంత్రి అయిపోవచ్చు. ఎంపీ కాకుండానే ప్రధాని పదవిలో కూర్చోవచ్చు. ఇవన్నీ ఈ దేశంలో జరిగాయి. ఇక తెలుగు రాజకీయాల్లో చూస్తే ఇప్పటిదాకా పురుషాధిపత్యం సాగుతోంది. మహిళా రాజకీయ నాయకురాళ్ళు ఉన్నారు కానీ వారు ద్వితీయ స్థానాలకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు ప్రముఖ రాజకీయ కుటుంబాల నుంచి వచ్చిన వైఎస్ షర్మిల, కల్వకుంట్ల కవిత ఇద్దరూ తమ రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ఈ ఇద్దరూ సొంత కుటుంబాలను వ్యతిరేకిస్తూ సొంత రాజకీయం చేస్తున్నారు. ఇందులో షర్మిల అయితే తెలంగాణాలో వైఎస్సార్ టీపీని స్థాపించి కొన్నాళ్ళు అక్కడ రాజకీయం చేశారు. చివరికి ఆ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి 2024 ఎన్నికల ముందు ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయ్యారు. ఆమె తానుగా గెలవకపోయినా వైసీపీని ఓడించారు. దాంతో పాటు వైసీపీకి రాయలసీమలో పెద్ద దెబ్బ తగిలి ఏకంగా విపక్ష స్థానానికి సైతం సరిపడా సీట్లు దక్కకుండా 11 సీట్లకే పరిమితమై చతికిలపడింది. ఇక ఏపీ కాంగ్రెస్ కి ఆమె ప్రెసిడెంట్ గా తనదైన శైలిలో పనిచేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అంతా కాంగ్రెస్ దే కావడం దాని అధినేత జగన్ కావడంతో వైఎస్సార్ వారసురాలిగా షర్మిలను పీసీసీ పీఠం మీద ఉంచితే ఎంతో కొంత కాంగ్రెస్ కి ఓటు బ్యాంక్ దక్కుతుందన్న ఆలోచనలో కాంగ్రెస్ పెద్దలు జాతీయ స్థాయిలో ఆలోచిస్తున్నారు అని అంటున్నారు.ఈ క్రమంలో ఏపీలో అదనంగా మరో యాభై శాతం సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అంతే కాదు మొత్తం సీట్లలో మూడవ వంతు మహిళలకు రిజర్వేషన్ అంటున్నారు. అంటే ఏపీలో 263 సీట్లు పెరిగితే అందులో 88 సీట్ల దాకా విమెన్ రిజర్వేషన్ కిందకు వస్తుంది. ఈ సీట్లలో పోటీ చేయడానికి మహిళా నాయకురాళ్ళు రెడీగా ఉండాల్సిందే. ఇప్పటికే కీలకమైన స్థానాల్లో ఉన్న వారికి ఈ సీట్ల పెరుగుదల రిజర్వేషన్లు అన్నవి అతి పెద్ద బూస్టింగ్ గా అని చెబుతున్నారు. మరీ ముఖ్యంగా కడప జిల్లాలో పది సీట్లు పదిహేను అవుతాయని అంటున్నారు. అయిదు సీట్లు మహిళలకు దక్కుతాయి. కడప అంటే వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోట. 2024 లో కడప ఎంపీ సీటుకు షర్మిల పోటీ చేశారు. లక్షన్నర ఓట్లు తెచ్చుకున్నారు. ఇపుడు పెద్ద నియోజకవర్గాలు చిన్నవిగా మారితే మహిళా రిజర్వేషన్లు అయితే షర్మిలకు కుటుంబ నేపథ్యం, రాజకీయంగా పరిస్థితులు అనుకూలించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఆమె మీద బలమైన అభ్యర్థులను ప్రత్యర్ధులు వెతకాల్సి ఉంటుంది. లేకపోతే స్టేట్ వైడ్ లీడర్ గా ఉన్న షర్మిల జాగ్రత్తగా చేసుకుంటే గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టడం కష్టం కాబోదు అని అంటున్నారు. కవిత తెలంగాణాలో కొత్త పార్టీని స్థాపించబోతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో కొత్తగా సీట్లు పెరగడం చిన్న అసెంబ్లీ నియోజకవర్గాలుగా మారడం కలిసి వచ్చే అంశమే అంటున్నారు. అక్కడ కూడా 59 దాకా సీట్లు మహిళా రిజర్వేషన్ల రూపంలో దక్కనున్నాయి. కవిత జనంలో ఉంటున్నారు తండ్రి కేసీఆర్ మాదిరిగానే ఫైర్ బ్రాండ్ గా ఉంటున్నారు. దాంతో ఆమె తనతో పాటు కొందరు మహిళా నేతలను కనుక జాగ్రత్తాగ ఎంపిక చేసుకుంటే రిజర్వ్ సీట్లలో గెలుచుకోగలరని అంటున్నారు. అలాగే ఇమేజ్ ఉన్న నాయకులు ఆమె పార్టీలో చేరితే చతుర్ముఖ పోరులో చిన్న నియోజకవర్గాల్లో ఓట్లు అటు నుంచి ఇటు అయితే గెలిచే వీలు ఉంటుందని లెక్క వేస్తున్నారు. మొత్తానికి కవిత పార్టీకి ఇది శు భారంభం అని అంటున్నారు. ఏది ఏమైనా మహిళా రాజకీయ నాయకురాళ్ళుగా పట్టుదలగా పోరాడుతున్న కవిత షర్మిల రాజకీయ జాతకాన్ని మార్చే విధంగా పునర్ విభజన కానీ మహిళా రిజర్వేషన్ కానీ ఉండబోతున్నాయా అంటే వేచి చూడాల్సిందే అంటున్నారు.

# మామిడి రైతులపై యుద్ధ ప్రభావం



**విజయవాడ-సూర్య వాస్తవం :** భారత్‌లో మామిడి సీజన్ ప్రారంభమైందంటే ఎగుమతిదారులలో ఎంతో ఉత్సాహం కనిపిస్తుంది. కానీ, 2026 ఏప్రిల్ నెలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా భారతీయ మామిడి ఎగుమతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మేలైన రకాలపై ఆల్ఫాన్సో, కేసర్, మన తెలుగు రాష్ట్రాల్లోప్రసిద్ధి చెందిన బంగినపల్లి వంటి రకాల ఎగుమతులకు ఈ యుద్ధం పెద్ద అడ్డంకిగా మారింది. రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించింది. దీనికి తోడు ఎర్ర సముద్రంలో నెలకొన్న అలజడుల వల్ల ప్రధాన షిప్పింగ్ లైన్లు తమ నౌకలను కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా మళ్లించాల్సి వస్తోంది. ఈ మార్పు వల్ల ప్రయాణం కాలం విపరీతంగా పెరగడమే కాకుండా ఓడరేవుల్లో రద్దీ పెరిగి కంటైనర్లు సకాలంలో తిరిగి రావడం లేదు. మామిడి వంటి త్వరగా పాడైపోయే పండ్ల రవాణాకు రీఫర్ అని పిలిచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్లు అత్యవసరం. ఈ కంటైనర్లలో ఉష్ణోగ్రతను కచ్చితంగా 11 నుంచి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచాలి. భారత్ సొంతంగా ఈ రీఫర్ కంటైనర్లను తయారుచేయదు. మనం పూర్తిగా అంతర్జాతీయ షిప్పింగ్ లైన్లపైనే ఆధాపడుతున్నాం. యుద్ధం కారణంగా ఈ కంటైనర్ల రాకపోకలు మందగించడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వీటి కొరత తీవ్రంగా ఉంది. యుద్ధం కారణంగా రవాణా రంగంపై పడిన ఆర్థిక భారం సామాన్యులనుగ్ర్భాంతికి గురి చేస్తోంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే సముద్ర రవాణా ఛార్జీలు కొన్ని మార్గాల్లో ఏకంగా 8 రెట్లు పెరిగాయి. యుద్ధం ఉన్న ప్రాంతాల గుండా ప్రయాణించే నౌకలపై బీమా ఛార్జీలు, అదనపు పన్నులు భారీగా పెరిగాయి. కేవలం మార్చి నెలలోనే రీఫర్ కంటైనర్ల ఛార్జీలు వెయ్యి డాలర్లు వరకు పెరిగాయి. కొన్ని మార్గాల్లో సుమారు నాలు గువేల డాలర్ల వరకు అదనపు పన్నులు విధిస్తున్నారు. ఇది సాధారణ రవాణా ఖర్చు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ప్రపంచ మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రమగామిగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పండే మామిడిలో 44 శాతం అంటే సుమారు 20.68 మిలియన్ టన్నులు భారత్ నుంచే వస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 56.5 మిలియన్ డాలర్ల విలువైన 29,938 టన్నుల తాజా మామిడి ఎగుమతి చేసింది. మన ఎగుమతుల్లో 40 శాతం నుంచి 45 శాతం వాటా గల్ఫ్ దేశాలదే. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉండే పీక్ సీజన్‌లో ఎగుమతిదారులకు ఇప్పటికే భారీ ఆర్డర్లు ఉన్నాయి. మామిడి పండు కోసిన తర్వాత కేవలం 28 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. సముద్ర మార్గంలో ప్రయాణ కాలం పెరగడం వల్ల పండ్లు గమ్యస్థానానికి చేరే లోపే పాడైపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ఎగుమతిదారులు విమాన రవాణాను ఎంచుకోవాల్సి వస్తోంది. సముద్ర రవాణా ఖర్చు కేజీకి 50 నుంచి 80 రూపాయలు. విమాన రవాణా ఖర్చు కేజీకి 240 రూపాయల నుంచి 300 రూపాయలు. విమాన రవాణా దాదాపు ఐదు నుంచి ఆరు రెట్లు ఖరీదైనదిగా కావడంతో ఎగుమతిదారుల లాభాలు తగ్గిపోతున్నాయ. ఈ సంక్షోభం కేవలం ఎగుమ తిదారులకే పరిమితం కాలేదు. మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని రైతులకు కూడా ఇది పెద్ద దెబ్బ. ఎగుమతులు నిలిచిపోతే, ఆ నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌కు మళ్లుతాయి. దీని వల్ల దేశీయంగా మామిడి ధరలు భారీగా పడిపోయి రైతులకు కనీస పెట్టుబడి పోటీని ఎదుర్కోవడంలో కూడా భారత్ వెనుకబడే అవకాశం ఉంది.ఈ సమస్య కేవలం మామిడికే పరిమితం కాలేదు. అరటి, ద్రాక్ష, ఉల్లిపాయలు, సీ ఫుడ్ వంటి త్వరగా పాడైపోయే వస్తువులపై కూడా ఈ ప్రభావం పడింది. ముంబైలోని జీఎస్పీటీ ఓడరేవులో వందలాది కంటైనర్లు నిలిచిపోయాయి.

**అనంతపురం డీఈఓకడప ప్రసాద్ బాబుకు గుండెపోటు**

## ఐసీయూలో కొనసాగుతున్న చికిత్స



**అనంతపురం, సూర్య వాస్తవం :**అనంతపురం జిల్లా డీఈఓ కడప ప్రసాద్ బాబు గుండెపోటుకు గురయ్యారు. పది తరగతి పబ్లిక్ పరీక్షల విధుల్లో భాగంగా స్పాట్ వాల్యుయేషన్ డ్యూటీలో ఉండగా అస్వస్థకు గురయ్యారు. వెంటనే ఆ శాఖ ఉద్యోగులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో గుండె నాళం బ్లాక్ అయినట్లు గుర్తించిన వైద్యులు.. ఆయన్ను ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. త్వరలోనే ఆయనకు స్టంట్ వేయనున్నట్లు వైద్య బృందం తెలిపింది.ప్రస్తుతం ప్రసాద్ బాబు ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్య బృందం వెల్లడించింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు భరోసా

**తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి**




**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గంలోని 48 మంది బాధితులకు మంజూరైన రూ. 68,99,628/- (అరవై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగభద్ర ప్రాజెక్టు హెచ్ఎల్సీ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పంపిణీ చేశారు. గురువారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దకొడుకులా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి సిఫార్సుతో బాధితులకు ఈ ఆర్థిక సాయం అందిందని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. తమకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబుకి, బీటెక్ రవి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## తొండూరు తహసీల్దార్ గా మధురవాణి



**తొండూరు - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన తొండూరు రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ గా జీవి మధురవాణి బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో కలసపాడు నుంచి తొండూరు రెవెన్యూ కార్యాలయానికి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె విలేకరు లతో మాట్లాడుతూ నేను తహసీల్దారుగా ఉన్నంతకాలం రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విధాలా సహకరిస్తారని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## వైకాపా నాయకులను పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**లింగాల సూర్య వాస్తవం:** లింగాల మండల పరిధిలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త మాజీ సర్పంచ్ గవిరెడ్డి మల్లికేశ్వరరెడ్డిని గురువారం ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు.అలాగే పార్నపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు గొర్తిరాఘవయ్యను కూడా ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శించాడు ఇటీవల రామయ్య ఓపేన్ హార్ట్ సర్జరీ చేయిచుకున్నారు. అలాగే మండలంలోని ఎత్తిపోతల పథకాలకు సంబంధించి అధికారులతో ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగు, నీటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే నీటిని విడుదల చేసి రైతులను, ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల భగీరథుడు విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి విశాల ఫెర్రర్ వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఆపద బంధువుడు వికాలుంగుల జీవితాలలో వెలుగులు నిప్పిన భగీరథుడు విన్సెంట్ ఫాథర్ ఫెర్రర్ గారి 106వ జయంతి సందర్భంగా పామిడి మండల సమైక్య భవనం నందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కేశవచారి సెక్రెటరీ వడ్ల సర్వేష్ నాగభూషణం మాతకు శివన్న సాంబయ్య మల్లికార్జున లక్షయ్య కొండాపురం సుంకన్న తిరుపల్ రెడ్డి శంకర తదితరులు పాల్గొన్నారు అంబెడ్కర్ కాలనీ పీటర్ విజయ్ విశాల ఫెర్రర్ వికాలుంగుల మండల సమైక్యకు రెండు చైర్లు వితారణ చేయడం చాలా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ! కొత్త పింఛన్లు ఎప్పుడిస్తారు?



**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి. వేంపల్లె - సూర్య వాస్తవం:** కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య,వితంతు,దివ్యాంగుల పింఛన్లు ఎప్పుడు ఇస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా అర్హులైన కొత్తవారికి వృద్ధాప్య,వితంతు,దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. వృద్ధాప్య,వితంతు పింఛన్లు వ్యక్తిగత పెన్షన్లు.కుటుంబ పెన్షన్లు కాదు.కుటుంబంలో ఒకరికే ఇస్తామనడం న్యాయం కాదు. కుటుంబంలో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి ఇవ్వడం న్యాయం అని తులసి రెడ్డి అన్నారు. మే నెల ఒకటో తేదీ నుంచైనా అర్హులైన కొత్తవారికి వృద్ధాప్య,వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు**

ఒక్కొక్క క్వార్టర్ కు 700 కోట్ల రూపాయల చొప్పున 9 టర్లకు కలిపి 6300 కోట్ల రూపాయలు విద్యా దీవెన లేక ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి. అదేవిధంగా ఏడాదికి 1100 కోట్ల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు కలిసి 2,200 కోట్ల రూపాయలు వసతి దీవెన బకాయిలు ఉన్నాయి. రెండింటికి కలిపి 8500 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక, కళాశాలలను నిర్వహించలేక కళాశాల యాజమాన్యాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా విద్యార్థులు పై చదువులకు పోలేక,ఉద్యోగాన్వేషణ చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విద్యా దీవెన,వసతి దీవెన పథకాల కింద పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల రూపాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవాలి**

ఈ రబీ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 12,07,500 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట వేశారు. దాదాపు37.61 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఒక్కొక్క ఎకరాకు రైతుకు 50 వేల రూపాయల నుంచి 70 వేల రూపాయల వరకు ఖర్చయింది. క్వింటాలుకు 2400 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీనివలన క్వింటాలకు 1500 రూపాయలు చొప్పున రైతులు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఒక్కొక్క క్వింటాల్ మీద రైతులు 900 రూపాయలు నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము మీనమేషాలు లెక్కిస్తూ, నిమ్మకు నీరె త్తినట్లు, ఉలుకు పలుకు లేకుండా ఉంది. మార్క్ఫెడ్ ద్వారా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలకు 2400 రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత




**నంబుల పూలకుంట - సూర్య వాస్తవం:** మండలంలోని పి. కొత్తపల్లి మరియు నంబులపూలకుంట గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో, నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం సంబంధించి గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల కొరకు చేపట్టవలసిన 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేయాలని గ్రామసభలలో పనులను గుర్తించి తీర్మానించడం జరిగింది. భూగర్భ జలాలు పెంపొందించాలంటే ముఖ్యంగా అన్ని కుంటలు, చెరువుల పునరుద్ధరణలో భాగంగా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా కాంటూర్ కందకాలు త్రవ్వించడం, ఫామ్ పాండ్స్ నిర్మాణం, చెక్ డ్యామ్స్ నిర్మాణం, అలాగే కాలువలలో పూడిక తీయడం, సప్లై అండ్ ఫీడర్ ఛానల్స్ ను పునరుద్ధరించడం, కట్ట బలోపేతం, కంప చెట్లు తొలగింపు వంటి పనులను ఈ 100 రోజుల కార్యచరణలో పుననిర్మించుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు ఎకరా పొలంలో 2 సెంట్లు నీరు ప్రవహించే పల్లానికి ఫామ్ పాండ్ నిర్మాణం చేపట్టాలని, పొలం చుట్టూ గట్లు నిర్మాణం చేసుకోవాలని, పొలాల్లో జనుము, జీలుగా,పిల్లి పెసర వంటి విత్తనాలు చల్లాలని, నేల కోతకు గురి కాకుండా గ్రీన్ కవర్ గా ఉపయోగపడుతుందని అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు వారి పొలాలలో బోర్ వెల్స్ చుట్టూ రీఛార్జ్ పిట్ ఏర్పాటు చేయాలని, దీని వల్ల భూమిలో తేమ శాతం పెరిగి, మరియు భూగర్భ జలాలను పెంపొందించవచ్చు అని తెలియజేశారు. ఈ యొక్క జలధార - జలహారతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, భూగర్భ జలాలు ప్రస్తుతం 20 మీటర్ల లోతులో ఉన్న దశ నుండి ఈ కార్యక్రమం ద్వారా నీటి మట్టాన్ని 3 నుండి 6 మీటర్లకు పెంచాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తో పాటు ఏపీవో శ్రీధర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు . ముబారక్ రమేష్ , ఉపాధిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, గ్రామ రైతులు మరియు సాగునీటి సంఘాల సభ్యులు మరియు ఆయా గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

# భిక్షాటన రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

**- అర్బన్ సీఐ కె.శ్రీరామ్**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణాన్ని భిక్షాటన రహితంగా మార్చడమే లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ మరియు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం సేవలు అభినందనీయమని పులివెందుల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీరామ్ కొనియాడారు.?గురువారం జయమ్మ కాలనీ, ముద్దనూరు రోడ్డులోని నిరాశ్రయుల వసతి గృహాన్ని సీఐ శ్రీరామ్ తన సిబ్బంది శ్రీనివాసులు,రామాంజనేయులుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడి వారికి అందుతున్న భోజన,వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారికి స్వయంగా భోజనం వడ్డించారు.?ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వీధుల్లో నివసించే నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కల్పించడంలో నిర్వాహకురాలు శ్రీలక్ష్మి చేస్తున్న కృషిని అభినందించారు.రోడ్ల పక్కన పడుకునే వారిని చేరదీసి,వారికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడం సంతోషదాయకమని పేర్కొన్నారు.?వసతి గృహ నిర్వాహకురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (వీకర్ సెక్షన్స్) ఆధ్వర్యంలో ప్రస్తుతం 32 మంది నిరాశ్రయులకు వసతి,శుభ్రమైన ఆహారం కల్పిస్తున్నామని తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా నిరాశ్రయులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని లేదా వసతి గృహానికి తీసుకురావాలని ఆమె ప్రజలను కోరారు.ఇక్కడ చేరడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని సహాయం కోసం 9908954607 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# ఎండలు తీవ్ర రూపం- ఉక్క పూతతో ప్రజలు

**40°C ఉష్ణోగ్రతలు**



**తొండూరు- సూర్యవాస్తవం:** ఎండలు తీవ్రత ఉన్నటు వంటి నేపథ్యంలో ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. దీంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. 35 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఎండవేడిమిని తట్టుకునేందుకు కొందరు గొడుగులు వేసుకుని.. మరికొందరు మహిళలు చున్నీలు,చీర కొంగులను పైన కప్పుకొని రాకపోకలు సాగిస్తున్నారు. ఎండల తీవ్రతతో విజయనగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3.30 గంటల వరకు రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఫుట్పాత్ వ్యాపారులు సైతం ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకూ,సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయని,ఈ మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం 4 గంటల తరువాత క్రమేణా ఉష్ణోగ్రతలు తగ్గినా,వేడి మాత్రం రాత్రి వరకూ కొనసాగుతుందని అంటున్నారు. పిల్లలు,గర్భిణిలు, బాలింతలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై
# నిర్లక్ష్య వైఖరి తగదు: ఫ్యాప్టో


**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్య వైఖరి తగదని అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో చైర్మన్ షేక్ జాబీర్, ప్రధాన కార్యదర్శి గఫార్ ఖాన్ లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దశలవారీ పోరాటంలో భాగంగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలలో మెరుగైన పిఆర్సి ఇస్తామని జీతాలు సకాలంలో చెల్లిస్తామని పెండింగ్ బకాయిలను, డీఏ లను చెల్లిస్తామని 12 వ పిఆర్సి ని వెంటనే నియమిస్తామని హామీలు ఇచ్చిందని, ఆ హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగానే ఈరోజు ఉద్యోగ ఉపాధ్యాయులు రోడ్డు ఎక్కి నిరసన చేయవలసిన పరిస్థితులు నెలకొన్నాయని వారు తెలియజేశారు. గత ఐదేళ్లుగా సంపాదిత సెలవుల నగదును ఇవ్వలేదని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో పనిచేస్తున్నారు




సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ ని అమలు చేయాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని, ఇటీవల ఉన్నతీకరించబడిన ఉన్నత పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పదవీ విరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ కముటేషన్, వెంటనే మంజూరు చేయాలనే తదితర డిమాండ్లతో ఈ రోజు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన తెలిపినట్లు వారు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ డిమాండ్లు నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు శివారెడ్డి, పల్లం రామచంద్ర,రాయచోటి రవిశంకర్, హరిబాబు ఇలియాస్ భాష, కే హేమలత,చంద్రశేఖర్, రవీంద్రనాథ్ రెడ్డి , దావుద్దీన్, లక్ష్మీ కళ్యాణి, చంద్రశేఖర్ రెడ్డి సీవీ రమణ, గోపాల్ దాస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# శిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు

## ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు
## ఆలయ అభివృద్ధికి సహకరించండి



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.


**ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పై అవగాహన
### ఉపాధి హామీ కూలీలకు వోఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**లింగాల - సూర్య వాస్తవం:** లింగాల మండల కేంద్రమైన లింగాల మండలంలోని ఉపాధిహామీ కరువు పనికి వెళ్తున్నటువంటి కూలీలకు లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గురువారం వడదెబ్బ (సన్ స్ట్రోక్‌పై) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ కారణంగా కలిగే అనారోగ్య సమస్యలపై కూలీలకు వివరించారు. ఈ సందర్భంగా కూలీలకు వోఆర్ఎస్ ప్యాకెట్‌లు పంపిణీ చేసి, వాటిని ఎలా తయారు చేసుకోవాలి, ఎప్పుడు ఉపయోగించాలి అనే విషయాలను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఎండలో పని చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తరచుగా నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య నర్సులు, సమగ్ర ఆరోగ్య కేంద్ర నిర్వాహకులు, ఆశా కార్యకర్తలు పాల్గొని కూలీలకు అవగాహన కల్పించారు.

## పండుగ వాతావరణం లో
# యేని మీద గంగమ్మ విగ్రహ ప్రతిష్ట
### - విశేష పూజలు నిర్వహించిన ఎంపీ అవినాష్ రెడ్డి





**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం మండలం లోని బిదినంచర్ల, చర్లోపల్లి, బోనాల, అంకేవారిపల్లి గ్రామాల సరిహద్దులలో వున్న శ్రీ "యేని మీద గంగమ్మ " స్వామి ప్రతిష్ట కార్యక్రమాలు గురువారం వైభవంగా కొనసాగగా జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక అతిధిగా పూజలలో పాల్గొన్నారు. సింహాద్రిపురం మండల పరిధిలోని బిదినంచర్ల గ్రామంలో నూతన హంగులతో నిర్మాణాన్ని పూర్తిచేసుకుని శ్రీ యేని మీద గంగమ్మ ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన, కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగగా గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని విశేష పూజల అనంతరం వేద పండితులు ఎంపీ అవినాష్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల ఆచార సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మంచి పరిణామం అని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో శుక్రవారం దేశవాళీ వృషభరాజములతో బండలాగుడు కార్యక్రమాలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలియజేయగా మహా ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరైన భక్తజనానికి అన్న ప్రసాదాలను అందించారు .ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సింహాద్రిపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, గ్రామస్తులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీ, బైక్ ఢీ - ఇద్దరు మృతి
### - కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు





**చక్రాయిపేట- సూర్య వాస్తవం:** చక్రాయపేట మండలంలో కొండప్ప గారి పల్లి క్రాస్ వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. రోడ్డు ప్రమాదానికి గురైన మరణించిన వారిలోఒకరు ఉందా శేఖర్,మరొకరు చిలేకంపల్లి గ్రామం నారపురెడ్డిపల్లికి చెందిన మోరం నాగిరెడ్డి మృత్యువాత పడ్డారు. వేంపల్లి నుండి శేఖర్ అను అతను రాయచోటి తహసిల్దార్ కార్యాలయంలో అసిస్టెంట్ గా పని చేయగా మరొకరు మరొకరు వారి అవసరం నిమిత్తం గాలివీడు క్రాస్ వద్ద లారీని ఓవర్టేక్ చేయబోయి ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాయచోటి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ కుందా శేఖర్ తోపాటు చిలేకంపల్లి గ్రామం నారపరెడ్డి పల్లె కు చెందిన మోరం నాగిరెడ్డి అనే వ్యక్తి కూడా మృతి చెందాడు. మృతదేహాలను వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృత దేహాల వద్ద కుటుంబీకుల కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తులు చనిపోవడంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## సంప్రదాయ ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం
### - ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి



**అనంతపురం - సూర్య వాస్తవం :**సంప్రదాయ ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ పీడీ ఎం.శ్రీదేవి తెలిపారు. అనంతపురంలోని రాణి నగర్ లోని ఆశా స్కూల్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఎనిమిదో పోషణ పక్వాడ కార్యక్రమానికి పీడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, ఏడు నెలలలోపు పిల్లల తల్లులకు ఎటువంటి ఆహారం తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఉప్పు తక్కువగా వాడటం వల్ల రక్తపోటు, గుండెజబ్బులు, మూత్రపిండాల సమస్యల నుంచి బయటపడొచ్చని పేర్కొన్నారు. పళ్లు, కూరగాయలు తరచూ తీసుకోవడం వల్ల అధిక బరువు, మధుమేహం, పోషకాహార లోపాన్ని అధికమించవచ్చని తెలిపారు. పీచు పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చని స్పష్టం చేసారు. సహజ ఆరోగ్య పదార్థాలను విరివిగా వాడితే.. అదనపు చక్కెర, ఏకాగ్రతలోపం, మానసిక స్థితిలో మార్పు, అతి చురుకుదనం లభిస్తుందని పీడీ శ్రీదేవి వివరించారు. వీటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం వివిధ రకాల ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. కార్యక్రమంలో అనంతపురం అర్బన్ సీడీపీఓ అనూరాధ, సూపర్ వైజర్ విజయ, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## పెళ్లి సందడిలో తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** కడప జిల్లా, వేంపల్లి టిటిడి కళ్యాణమండపంలో గురువారం సింగం శివశంకర్ రెడ్డి, దుర్గా భవాని ల వివాహం ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరిమిరెడ్డి అమర్నాథ్ రెడ్డి, నామా వినయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అన్నిటికంటే పవిత్ర మైందని, ఆ బంధానికి వివాహం చట్టబద్ధత,సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

## తలనీలాల కార్యక్రమానికి
## హాజరైన టిడిపి ఇన్‌చార్జ్ బీటెక్ రవి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లెలో గురువారం నాడు ఉర్దూషాదీ ఖానాలో టిడిపి కార్యకర్త ఎస్. అల్తాఫ్ తన కుమారులకు తలనీలాల కార్యక్రమానికి తన ఆహ్వానం మేరకు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆల్తాఫ్ కుమారులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల ఐకమత్యమే పార్టీకి మహాబలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల ఇంచార్జ్ అజ్జగుట్ట రఘునాథరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, వేంపల్లె మండల కన్వీనర్ రామ్ ముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), అలవలపాడు బాలస్వామి రెడ్డి, దేవస్థాన చైర్మన్ పివి రమణ, పసుపులేటి వీరభద్ర, భాస్కర్ రెడ్డి, మహమ్మద్, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, గంగాధర్ రెడ్డి, దక్క రమేష్,తక్కల్ల షరీఫ్, మరియు టిడిపి కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొని ఆశీర్వదించారు.

## ఇడుపులపాయలో తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

**జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగిందని మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి తెలిపారు. పాపాగ్ని నది నుండి గ్రామానికి వచ్చే తాగునీటి పైపు లైన్ దెబ్బతినడంతో ఈ సమస్య ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ, తక్షణ స్పందన లభించలేదని తెలిపారు. దీనితో పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు, తన ఆధ్వర్యంలో వర్కర్ల ద్వారా పనులు నిర్వహించబడినట్లు తెలిపారు. మరమ్మత్తులు పూర్తికావడంతో ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందని పోతిరెడ్డి చలపతి వెల్లడించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**వేంపల్లె - కదిలించే వార్త:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బం్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు లు వెల్లడించారు. ఈనెల 12న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వివిధ రకాల సాధారణ వైద్య సేవలతో పాటు స్త్రీ సంబంధిత వ్యాధులపై, కంటి సంబంధిత వ్యాధులపై ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వేంపల్లె మండల ప్రజలు, పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వేంపల్లె మానవత స్వచ్ఛంద సేవా సంస్థని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**- విబిజీ రామ్ జీ ని రద్దు చేయాలి**

**పాదయాత్రను జయప్రదం చేయండి**



**వేంపల్లె సూర్య వాస్తవం:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి వెంకట రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ దాడిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 12 వరకు, అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు పాదయాత్ర చేపట్టారని, ఆ పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కష్ట జీవుల జీవనానికి ఎంతో ఉపయోగ పడే ఆ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం వేసే విధంగా విబిజీ రామ్ జీ పథకాన్ని రూపొందించినట్లు ఆరోపించారు. దీంతో పేదలకు భారీ నష్టం కలుగుతుందన్నారు. సిపిఐ ప్రాంతీయ సహాయ కార్యదర్శి బ్రహ్మం, నాయకులు చాంద్ బాషా, సుభాహాన్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**వేముల - సూర్య వాస్తవం:** వేములలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దక్షిణా మూర్తి పేర్కొన్నారు. గురువారం స్థానిక వేముల పంచాయతీ పరిధిలోనీ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి అడ్మిషన్స్ కోసం ఆ కళాశాల అధ్యాపక బృందం ప్రచారం చేపట్టారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఇసీ, హెచ్ ఇ సీ, గ్రూప్ లు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేసారు. పదవ తరగతి పాస్ అయినా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాల కోసం ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని అయన కోరారు . ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మస్తానయ్య, సుబ్బారాయుడు, బాలయ్య, భాస్కర, అంజాద్ అలీ, జగన్, సతీష్ రెడ్డి, పుల్లయ్య, బాబీ, తదితరులు పాల్గున్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**తెలియజేసిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్**

**పామిడి -సూర్య వాస్తవం:** పామిడి మండలం తంబళ్ల పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు చంద్రా యుడు ఆహ్వానం మేరకు వారి మనవరాలు వివాహ వేడుకకు కోటకొండ ఆంజనేయస్వామి సన్నిధిలో జరుగుతున్న వివాహ వేడుక హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత కక్షలతో న్యాయవాది దారుణ హత్య

## - ఐదుగురు నిందితుల అరెస్ట్

**పథకం ప్రకారం ఇంటిపై దాడి చేసి**

**రాళ్లతో మోది హత్య**

**పరారీలో మరో నిందితుడు..**

**ట్రాక్టర్లు, బైకులు స్వాధీనం**

**రాయచోటిలో వివరాలు వెల్లడించిన**

**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం:** గ్రామంలో ఆధిపత్య పోరు, పాత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం ఓ న్యాయవాదిని అతి దారుణంగా హత్య చేసిన ఉదంతంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ వెల్లడించారు. గురువారం రాయచోటిలోని పాస్‌పోర్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసు వివరాలను మీడియాకు వివరించారు.

**హత్యకు దారితీసిన కారణాలు**

కేవీ పల్లి మండలం పాత వడ్డేపల్లి గ్రామం కు చెందిన లాయర్ పూజారి యల్లయ్యకు, అదే గ్రామానికి చెందిన నిందితులకు మధ్య గత కొంతకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. యల్లయ్య తన హోదాను అడ్డుపెట్టుకుని తమను తక్కువ చేసి చూస్తున్నాడని, పాత కేసుల ప్రస్తావన తెస్తూ గ్రామస్థుల ముందు అవమానిస్తున్నాడని నిందితులు కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన యల్లయ్య ఇంటి ముందు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు విషయంలో జరిగిన ఘర్షణ హత్యకు తక్షణ కారణమైంది.

**ముందస్తు పథకం ప్రకారం దాడి**

హత్య చేయాలనే ఉద్దేశంతో నిందితులంతా కడప-పీలేరు రహదారిలోని మఠంపల్లి క్రాస్ వద్ద సమావేశమై స్కెచ్ వేశారు. పథకం ప్రకారం యల్లయ్య ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా ట్రాక్టర్లను నిలిపి దిగ్బంధనం చేశారు. రాత్రి 11 గంటల సమయంలో ఇంటిపై దాడి చేసి, అడ్డువచ్చిన యల్లయ్య తల్లిదండ్రులను బయటకు లాగి కొట్టారు. అనంతరం యల్లయ్యను పట్టుకుని, కదలకుండా చేతులు కాళ్లు నొక్కిపెట్టి పెద్ద బండరాళ్లతో తలపై బలంగా మోది ప్రాణాలు తీశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన యల్లయ్య తల్లిదండ్రులు ప్రస్తుతం తిరుపతిలో చికిత్స పొందుతున్నారు.

**అరెస్ట్ వివరాలు - స్వాధీనం చేసుకున్న సొత్తు**

ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ పర్యవేక్షణలో, కలకడ సీఐ లక్ష్మన్న బృందం గురువారం (ఏప్రిల్ 9) ఉదయం గడి క్రాస్ బస్ స్టాప్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారు1. కుంచెపు శ్రీనివాసులు (39), 2. కుంచెపు మోహన్ బాబు (27), 3. కుంచెపు పురుషోత్తం (28), 4. పూజారి శంకరయ్య (26), 5. బండి శివ (35) (మరో నిందితుడు కుంచెపు నాగేశ్వర్ పరారీలో ఉన్నాడు)

నిందితుల నుండి హత్యకు ఉపయోగించిన రెండు బండరాళ్లు, 5 కట్టెలు, రెండు మోటార్ సైకిళ్లు మరియు రెండు ట్రాక్టర్లన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసు బృందానికి అభినందనలు:**

కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకున్న రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, కలకడ సీఐ లక్ష్మన్న, కేవీ పల్లి ఎస్ఐ శివకుమార్, కలకడ ఎస్ఐ రామాంజనేయులు మరియు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో వ్యక్తిగత కక్షలతో దాడులకు పాల్పడే వారికి స్థానం లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.



**పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ**

## ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత

**- టీడీపీ కార్యాలయంలో క్యాడర్‌తో సమీక్ష సమావేశం**

**పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలతో ఇంచార్జ్ బీటెక్ రవి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి లబ్ధిదారునికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో,నిలిచిపోయినపనులను,త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు,తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా , మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అమర్నాథ్ యాదవ్, నల్ల గారి భాస్కర్ రెడ్డి, ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి శ్రేణులు కార్యకర్తలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు



**మౌలాకా పహాడ్ గంధం మహోత్సవానికి ఆహ్వానం**

## సుగవాసి ప్రసాద్ బాబుకి వెల్ఫేర్ కమిటీ సభ్యుల వినతి



**అన్నమయ్య - బ్యూరో సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం మండలం కలిచర్ల గ్రామం నందు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే మౌలాకా పహాడ్ గంధం మహోత్సవం ఈ ఏడాది 16-04-2026 న జరగనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మౌలాకా పహాడ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురువారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్ లోని టీడీపీ కార్యాలయంలో కమిటీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాదపూర్వకంగా కలుసుకుని, గంధం మహోత్సవం ఫాతెహా కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరై వేడుకను విజయవంతం చేయాలని కోరారు. మౌలాకా పహాడ్ గంధం మహోత్సవం అనేది కలిచర్ల గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఒక పవిత్ర సంప్రదాయంగా నిలిచిందని, ఈ మహోత్సవం ద్వారా గ్రామాల్లో ఐక్యత, భక్తి భావన, సంస్కృతి పరిరక్షణ మరింత బలపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ,“ప్రజల విశ్వాసంతో, భక్తితో నిర్వహించే ఇటువంటి మహోత్సవాలు మన సంప్రదాయానికి ప్రతీకలు. మౌలాకా పహాడ్ గంధం మహోత్సవం విజయవంతంగా జరగాలని కోరుకుంటున్నాను. అవకాశం మేరకు కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తాను” అని తెలిపారు. అంతేకాకుండా గ్రామ ప్రజల సంక్షేమం కోసం వెల్ఫేర్ కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మౌలాకా పహాడ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో ‘ప్రతిభ చాటిన విద్యార్థులు

**లేపాక్షి నవోదయకు ఉరవకొండ విద్యార్థులు ఎంపిక**



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవ కొండలోని ప్రతిభా నవోదయ సైనిక కోచింగ్ సెంటర్ సాధించిన విజయం నిజంగా అభినందనీయం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి పాఠశాలలకు ఎంపికవ్వడం వారి కష్టానికి, కోచింగ్ సెంటర్ నాణ్యతకు నిదర్శనంజవహర్ నవోదయ విద్యాలయ (జీఎన్‌వీ) ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, లేపాక్షి నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు ప్రీతి ప్రణవి,జస్మిత,మౌనిష్ **నిర్వాహకుల స్పందన:** కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వెంకట రమణ ఫలితాలను వెల్లడిస్తూ విద్యార్థులను అభినందించారు. **తల్లిదండ్రుల హర్షం:** తమ పిల్లలు ప్రతిష్టాత్మకమైన నవోదయ పాఠశాలకు ఎంపికవ్వడం పట్ల తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘనత అనంతపురం జిల్లా, ఉరవకొండ పట్టణంలో చోటుచేసుకుంది. నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ భవిష్యత్తు లభిస్తుంది. ఈ ముగ్గురు విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

## 'వారణాసి' స్టోరీ..

# ఇదే నిజమైతే రికార్డుల మోతే!



సూపర్‌స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ యాక్షన్ టైమ్ ట్రావెల్ మూవీ -వారణాసి-. జక్కన్న అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాష్ రాజ్ కనిపించనున్నారు. ఇందులో మహేష్ రుద్రగా, శ్రీరాముడిగా రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించి సర్‌ప్రైజ్ చేయబోతున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది.

ప్రస్తుతం పృథ్వీరాజ్ సుకుమార్‌కు సంబంధించిన కీలక పోర్షన్ షూటింగ్ పూర్తి కావడంతో తను రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం మహేష్‌పై కీలక ఘట్టాలని చిత్రీకరిస్తున్నారు. ఇందు కోసం హైదరాబాద్‌లో వారణాసిని తలపించే సెట్‌ని నిర్మించడం తెలిసిందే. అక్కడే పలు కీలక సన్నివేశాలని షూట్ చేస్తున్నారని తెలిసింది. ఫస్ట్ గ్లింప్స్‌తో సంచలన సృష్టించిన -వారణాసి-కి సంబంధించిన ప్రతి విషయాన్ని జక్కన్న సీక్రెట్‌గా ఉంచుతున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ లీక్ కాకూడాదని జాగ్రత్తలు పడుతున్నారు.

ఈ నేపథ్యంలోనే ఈ సినిమా కోసం పని చేస్తున్న వీఎఫ్ ఎక్స్ సంస్థ -వారణాసి- కథని సంక్షిప్తంగా తన వెబ్ సైట్‌లో షేర్ చేసింది. దీనిపై నెట్టింట ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. వారణాసి టైమ్ ట్రావెల్ మూవీ అన్న విషయం అందరికి తెలిసిందే. అయితే వీఎఫ్ ఎక్స్ సంస్థ -వారణాసి- స్టోరీపై ఆసక్తికర పోస్ట్‌ని వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసింది. శివభక్తుడైన రుద్ర కాలాన్ని సైతం అధిగమించే ఒక ప్రమాదకర యాత్రకు బయలుదేరతాడు. అతడి లక్ష్యం అపారమైన శక్తి కలిగిన ప్రస్తుతం కనిపించకుండా పోయిన ఓ విశ్వ కళాఖండం, ఆభరణాన్ని కనుగునే ప్రయత్నం.

ఈ క్రమంలో శతాబ్దాలుగా మరుగున పడిన ప్రాచీన రహస్యాలను ఒకదానితో ఒకటి జోడించుకుంటూ ముందుకు సాగుతాడు. అప్పుడే ఈ మిషన్ వెనకున్న అసలు నిజాన్ని గ్రహిస్తాడు. తనని ఈ దిశగా నడిపించిన శక్తి,కుట్రలు, కుతంత్రాల మేధావి (పృథ్వీరాజ్ సుకుమారన్) గురించి తెలుసుకుంటాడు. ప్రపంచంపై సంపూర్ణ ఆధిపత్యాన్ని శాస్వతంగా స్థాపించాలనే దృఢ సంకల్పంతో ఉన్న వ్యక్తి ఎవరో తెలిసిన తరువాత ఆ శివ భక్తుడు తీసుకున్న నిర్ణయం ఏంటీ?..విశ్వాసాన్ని సైతం శాసించే శక్తి దుష్టుల పాలు కాకుండా ఎలా అడ్డుకున్నాడు? - అంటూ వీఎఫ్ఎక్స్ కంపనీ తన వెబ్ సైట్‌లో పోస్ట్ చేసింది.

దీంతో ఈ సంక్షిప్త కథ నెట్టింట ట్రెండ్ అవుతూ చర్చనీయాంశంగా మారింది. ఇదే నిజమైతే వరల్డ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయమనే సంకేతాలు, కామెంట్‌లు వినిపిస్తున్నాయి. రాజమౌళి తను రూపొందించే సినిమాల కథలని ముందే రివీల్ చేసినా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయాల్ని సొంతం చేసుకున్న సందర్భాలున్నాయి. -వారణాసి- స్టోరీ బయటికి వచ్చేసినా కథనంతో మ్యాజిక్ చేయడంలో రాజమౌళి మాస్టర్ అన్న విషయం తెలిసిందే. అదే తరహాలో వారణాసి స్టోరీ బయటికి వచ్చేసినా తనదైన శైలిలో అబ్బుర పరిచే స్థాయిలో కథనాన్ని నడిపించి వరల్డ్ బాక్సాఫీస్ వద్ద వండర్స్ క్రియేట్ చేస్తాడని అబిమానులు, సినీ ప్రియులు చెబుతున్నారు.

# నేహా శర్మ అందాల విందు..

## ఫ్యాన్స్ ఫిదా



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'చిరుత' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన నేహా శర్మ, తన గ్లామర్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. వయసు పెరుగుతున్నా కొద్దీ తన ఫిట్‌నెస్‌తో మరింత యంగ్‌గా, ఆకర్షణీయంగా కనిపిస్తూ కుర్రకారును మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ ఫోటోలతో పాటు ఆమె ఇచ్చిన క్రేజీ క్యాప్షన్ కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటూ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. స్టైలిష్ వెస్ట్రన్ లుక్‌లో నేహా హంగామా: నేహా శర్మ తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలలో చాలా బోల్డ్‌గా కనిపిస్తోంది. ఆమె ధరించిన వెస్ట్రన్ డ్రెస్ తన గ్లామర్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది. ముఖ్యంగా తన టోన్డ్ లెగ్స్ కనిపించేలా ఆమె ఇచ్చిన స్టిల్స్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోలకు ఆమె "వైల్డ్ డెల్యూషనల్.. అండ్ ఐ లైక్ ఇట్ లైక్ దట్" అంటూ ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లు వచ్చి చేరాయి. ఆమె స్టైలింగ్ చూస్తుంటే ఫ్యాషన్ విషయంలో నేహాకు సాటి ఎవరూ లేరనిపిస్తోంది. చిరుత నుండి ప్రయాణం: తెలుగు ప్రేక్షకులకు నేహా శర్మ అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'చిరుత' సినిమాతో ఆమె కెరీర్ గ్రాండ్‌గా మొదలైంది. ఇక మొదటి సినిమాతోనే తన అందం మరియు అభినయంతో తెలుగు వారి మనసు గెలుచుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ అక్కడ బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. హిందీలో పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించినప్పటికీ, ఇప్పటికీ ఆమె తెలుగు సినిమాల్లో కనిపిస్తే చూడాలని మన ఆడియన్స్ కోరుకుంటూనే ఉంటారు.నేహా శర్మ ఇంత గ్లామరస్‌గా ఉండటానికి ప్రధాన కారణం ఆమె క్రమం తప్పకుండా చేసే వర్కవుట్స్. ఆమె ఒక కంప్లీట్ ఫిట్‌నెస్ ఫ్రీక్ అని చెప్పవచ్చు. ఇక ఆమె జిమ్‌లో కష్టపడుతున్న వీడియోలను, యోగా చేస్తున్న ఫోటోలను తరచుగా తన అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇక సరైన ఆహారం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి వల్లే ఆమె తన బాడీని ఇంత పర్ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే బీచ్ ఫోటోలైనా, స్టైలిష్ మోడ్రన్ డ్రెస్సులైనా నేహాకు చాలా చక్కగా నప్పుతాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో నేహా శర్మకు ఉన్న ఫాలోయింగ్ చూస్తుంటే ఆమె ఒక గ్లామర్ క్వీన్ అని ఒప్పుకోక తప్పదు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ మరియు బోల్డ్ ఫోటోషూట్‌లతో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటోంది. తన స్కిన్‌కేర్ రొటీన్ నుంచి ఫిట్‌నెస్ టిప్స్ వరకు అన్నీ షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కు దగ్గరగా ఉంటోంది. రాబోయే రోజుల్లో మరిన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులతో ఆమె ప్రేక్షకులను అలరించాలని ఆశిద్దాం. నేహా లేటెస్ట్ ఫోటోలు మాత్రం ఇప్పుడు కుర్రాళ్లకు నిద్ర లేకుండా చేస్తున్నాయనడంలో సందేహం లేదు!



## ఐపీఎల్ చరిత్రలోనే

# అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు ఇవే!

ఐదో స్థానంలో నిలిచిన 2023 ఫైనల్ ఒక ఎమోషనల్ రోలర్ కోస్టర్. వర్షం కారణంగా నిలిచిపోయిన ఈ మ్యాచ్ అర్ధరాత్రి దాటిన తర్వాత రిజర్వ్ డే రోజున జరిగింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే కేవలం క్రికెట్ కాదు.. అదొక భావోద్వేగాల ప్రవాహం. మైదానంలో ఆటగాళ్ల మధ్య పోరు, గ్యాలరీలో అభిమానుల అరుపులు.. చివరి బంతి వరకు కొనసాగే ఉత్కంఠ.. ఇవన్నీ ఐపీఎల్‌ను ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన లీగ్‌గా మార్చాయి. తాజాగా ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్ ఐఎండీబీ... ఐపీఎల్ చరిత్రలో ప్రేక్షకులను అత్యధికంగా అలరించిన ఊపిరి బిగబట్టేలా చేసిన టాప్-5 ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా మరోసారి పాత జ్ఞాపకాలను క్రికెట్ ప్రేమికుల కళ్లముందు కదలాడేలా చేస్తోంది.



1. 2019 ఫైనల్: ముంబై ఇండియన్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది 2019 ఐపీఎల్ ఫైనల్. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన రెండు జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ క్లాసిక్ థ్రిల్లర్. ముంబై నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై చివరి వరకు పోరాడింది. లసిత్ మలింగ వేసిన ఆఖరి ఓవర్లో చివరి బంతికి కేవలం ఒక పరుగు తేడాతో ముంబై విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. షేన్ వాట్సన్ రక్తమోడుతున్న గాయంతో ఆడిన ఇన్నింగ్స్ ఇప్పటికీ అభిమానుల గుండెల్లో నిలిచిపోయింది.

2. 2023: రింకూ సింగ్ 'మిరాకిల్' (కోల్ కతా జం గుజరాత్ టైటాన్స్) రెండో స్థానంలో నిలిచిన మ్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో అసాధ్యం అనిపించిన లక్ష్యాన్ని రింకూ సింగ్ సుసాధ్యం చేశాడు. చివరి ఓవర్లో విజయానికి 29 పరుగులు కావాల్సి ఉండగా యశ్ దయాళ్ బౌలింగ్‌లో వరుసగా ఐదు సిక్సర్లు బాదిన రింకూ సింగ్, కేకేఆర్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ ఫినిషింగ్‌గా గుర్తింపు పొందింది.

3. 2014: ముంబై ఇండియన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మూడో స్థానంలో నిలిచిన ఈ మ్యాచ్ ఒక వ్యూహాత్మక అద్భుతం. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే రాజస్థాన్ నిర్దేశించిన 190 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబై కేవలం 14.4 ఓవర్లలోనే ఛేదించాల్సి ఉంది. కోరీ ఆండర్సన్ విధ్వంసం.. ఆఖరి బంతికి ఆదిత్య తారే కొట్టిన సిక్సర్ ముంబైని ప్లేఆఫ్స్‌కు చేర్చాయి. రన్ రేట్ లెక్కలతో సాగిన ఈ మ్యాచ్ ప్రతి క్షణం ఉత్కంఠను రేకెత్తించింది.

4. 2017 ఫైనల్: ముంబై ఇండియన్స్ వర్సెస్ కెవిన్ పీటర్సన్ సంచలన కామెంట్స్ నాలుగో స్థానంలో 2017 ఫైనల్ నిలిచింది. ముంబై ఇండియన్స్ కేవలం 129 పరుగులు మాత్రమే చేసినప్పటికీ అద్భుతమైన బౌలింగ్‌తో పుణె జట్టును కట్టడి చేసింది. ఆఖరి ఓవర్లో మిచెల్ జాన్సన్ అద్భుతమైన బౌలింగ్‌తో ముంబై మళ్ళీ ఒకే ఒక్క పరుగు తేడాతో విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్ ఐపీఎల్‌లో బౌలర్లు కూడా మ్యాచ్‌లను గెలిపించగలరని నిరూపించింది.

5. 2023 ఫైనల్: చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ ఐదో స్థానంలో నిలిచిన 2023 ఫైనల్ ఒక ఎమోషనల్ రోలర్ కోస్టర్. వర్షం కారణంగా నిలిచిపోయిన ఈ మ్యాచ్ అర్ధరాత్రి దాటిన తర్వాత రిజర్వ్ డే రోజున జరిగింది. చివరి రెండు బంతుల్లో 10 పరుగులు కావాల్సిన తరుణంలో రవీంద్ర జడేజా ఒక సిక్స్, ఒక ఫోర్ కొట్టి చెన్నైకి ఐదో టైటిల్‌ను అందించాడు. ధోనీ భావోద్వేగానికి లోనై జడేజాను ఎత్తుకున్న దృశ్యం ఐపీఎల్ చరిత్రలో మరుపురాని ఘట్టం. ఐఎండీబీ విడుదల చేసిన ఈ టాప్-5 జాబితా చూస్తే ఐపీఎల్ ఎందుకు ప్రపంచంలోనే బెస్ట్ లీగ్ అనేది అర్థమవుతుంది. కేవలం బ్యాట్, బాల్ మధ్య పోరు మాత్రమే కాకుండా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే పట్టుదల, చివరి క్షణం వరకు వదలని పోరాటం ఐపీఎల్ సొంతం. ఈ ఐదు మ్యాచ్‌లు క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డాయి.

## ముకుల్ చౌదరి సంచలన బ్యాటింగ్...

## ఓటమి అంచు నుంచి లక్నో థ్రిల్లింగ్ విక్టరీ



ఐపీఎల్ 2026 సీజన్‌లో మరో ఉత్కంఠభరితమైన మ్యాచ్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఓటమి ఖాయం అనుకున్న మ్యాచ్‌లో యువ ఆటగాడు ముకుల్ చౌదరి (54లి నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ 3 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి బంతి వరకు పోరాడిన లక్నో, చిరస్మరణీయ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

182 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ ఛేదనలో తడబడింది. మార్ష్ (15), మార్క్‌రమ్ (22), పంత్ (10) వంటి కీలక బ్యాటర్లు త్వరగా వెనుదిరగడంతో లక్నో కష్టాల్లో పడింది. ఆయుష్ బదోని (54) హాఫ్ సెంచరీతో జట్టును ఆదుకునే ప్రయత్నం చేసినా, అతను కూడా ఔట్ కావడంతో లక్నో 128 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది.

ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన ముకుల్ చౌదరి, మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కోల్‌కతా బౌలర్లపై ఎదురుదాడికి దిగి, కేవలం 27 బంతుల్లో 2 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 200.00 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 54 పరుగులు చేశాడు. చివరి ఓవర్లో విజయానికి 14 పరుగులు అవసరం కాగా, వైభవ్ అరోరా బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాది స్కోరును సమం చేశాడు. చివరి బంతికి సింగిల్ తీసి జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే (41), అంగ్‌క్రిష్ రఘువంశీ (45) రాణించగా, చివర్లో రోవ్‌మన్ పావెల్ (39లి) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, ముకుల్ చౌదరి అసాధారణ పోరాటంతో కోల్‌కతాకు సొంతగడ్డపై ఓటమి తప్పలేదు.

# త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభం: ఆర్థికమంత్రి వెల్లడి

## - గ్రామ సంఘాల సహాయకులకు చేతికి స్మార్ట్ ఫోన్లు



**ఉరవకొండ - సూర్య వాస్తవం :**ఉరవకొండలో అన్న క్యాంటీన్ ప్రారంభానికి రంగం సిద్ధం కావడం ఆ ప్రాంత పేద ప్రజలకు నిజంగా ఒక శుభవార్త. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా పనులను పర్యవేక్షించడం, పనులు తుది దశకు చేరుకున్నాయని స్పష్టం చేయడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా (రోగుల సహాయకులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది).

**కేవలం 5 రూపాయలకే నాణ్యమైన భోజనం.**

పేదలు, కూలీలు మరియు మధ్యతరగతి ప్రజలకు ఆకలి తీర్చడం. భవన నిర్మాణం పూర్తయింది, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది.గతంలో అన్న క్యాంటీన్లు నిరుపేదలకు ఒక వరప్రదాయినిగా నిలిచాయి. ఇప్పుడు తిరిగి ఉరవకొండలో ఈ క్యాంటీన్ అందుబాటులోకి రావడం. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగుల బంధువులుకు బయట ఎక్కువ ఖర్చు పెట్టి భోజనం చేసే అవసరం తప్పుతుంది. తక్కువ ధరకే శు చీశుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.త్వరలోనే ఈ క్యాంటీన్ అందుబాటులోకి వస్తుందని మంత్రి ప్రకటించిన నేపథ్యంలో, స్థానిక ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అలాగే గ్రామ సంఘాల సహాయకులకు

ఆధునిక 5+ స్మార్ట్‌ఫోన్లను మంత్రి పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత వేగంగా,



పారదర్శకంగా సేవలు అందించడం మరియు మహిళా సంఘాలను బలోపేతం చేయడం.

ఈ నిర్ణయం వల్ల కలిగే ప్రయోజనాలు ?డిజిటల్ సాధికారత క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా సహాయకులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వారి పనితీరు మెరుగుపడుతుంది.

పారదర్శకత ప్రభుత్వ పథకాలు, సంఘాల పొదుపు వివరాలు మరియు ఇతర లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఈ 5+ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయి.

5+ నెట్‌వర్క్ వేగం వల్ల డేటా ఎంట్రీ మరియు రిపోర్టింగ్ పనులు వేగంగా పూర్తవుతాయి, దీనివల్ల సమయం ఆదా అవుతుంది.

కూటమి ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను ఆధునీకరించడంపై దృష్టి సారించడం శుభపరిణామం. పయ్యావుల కేశవ్ తన నియోజకవర్గంలో ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించడం ద్వారా అట్టడుగు స్థాయి కార్యకర్తలకు మంచి ప్రోత్సాహం లభిస్తుంది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురుగొండలో టీడీపీ కార్యాలయ ప్రారంభం

- అభివృద్ధి పనులకు శ్రీకారం
- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ
- డాక్టర్ దారా అంకయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం






**నాయుడుపేట- సూర్య వాస్తవం:**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే తమ లక్ష్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో కురుగొండ పీఏసీఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ దారా అంకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కురుగొండ పీఏసీఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ దారా అంకయ్య ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంను శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కురుగొండ గ్రామ అభివృద్ధికి



ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి అవసరమైన నిధులను కేటాయించి రహదారులు, తాగునీరు, కాలువలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు.

**అనంతరం కురుగొండ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు....**

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు , మండల ఏఎంసీ డైరెక్టర్ గోను బాబు, తిరుమూరు సుధాకర్ రెడ్డి, కట్టా వెంకటరమణారెడ్డి, నానబాల సుబ్బారావు, నిత్య కృష్ణారెడ్డి, కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తలనీలాలు వేలంపాట ద్వారా మఠం ఆదాయం 87 లక్షలు




**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు 2026 - 2027 సంవత్సరానికి గాను భక్తులు సమర్పించిన తలనీలాలు వసూలు చేసుకునే హక్కునకు వేలంపాట నిర్వహించగా 87 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు.... ఈ వేలం పాట శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారి అనుమతులతో... దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్ జె సి చంద్ర శేఖర్ అజాద్ , అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పర్యవేక్షణలో జరిగినట్లు ఆయన తెలిపారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించిన మఠం యాజమాన్యం

**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం :**జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆదేశాల మేరకు మేనేజర్ ఈశ్వరయ్య చారి సూచనలతో మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా గురువారం డాక్టర్ సంపత్ చేతుల మీదుగా పులిహోర ,పెరుగన్నం అందించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి మఠం సిబ్బంది ఉన్నారు.



# బడ్జెట్ 2026--27 అవుట్‌రీచ్'లో పాల్గొన్న ఆర్థికమంత్రి మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ : సూర్య వాస్తవం** :ఉరవకొండలో జరిగిన ఈ “బడ్జెట్ 2026--27 అవుట్‌రీచ్” కార్యక్రమం ద్వారా బడ్జెట్ వివరాలను నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం శు భపరిణామం. అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ 2026--27 బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులపై ప్రజలకు, అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించడం.”బడ్జెట్ అనేది కేవలం అంకెల గారడీ కాదు, అది సామాన్యుడి అభివృద్ధికి వేసే పునాది. ప్రతి రూపాయి అర్హుడైన లబ్ధిదారునికి చేరాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం.” ఈ కార్యక్రమం లో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి





**అనంతపురం - సూర్య వాస్తవం :** ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో. అనంతపురం జిల్లా ఆపద్బాంధవుడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ఆర్డిటి సశీస్థవ్యవస్థాపకులు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా వైద్య విద్య ఉద్యోగం గ్రామ అభివృద్ధి. జిల్లాలో అన్ని కులాలకి మతాలకి అనుబంధం గ్రామం అభివృద్ధి బాటలో నడిపిస్తూ. ఎంతోమందికి. ఆర్డిటి సమస్త ద్వారా తోడుండి ఫెర్రర్ జిల్లా అభివృద్ధి బాటగా నిలిసి ఆయన మహనీయుడు అడుగుజాడల్లో నిలిచి ఆయన ఆశయాలను కొనసాగించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రత్యేక విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పి రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగారికి చిన్న పెద్దన్న రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు రమణ. ఎమ్మార్పీఎస్ నాయకులు పకీరప్ప నాగేష్ నాగేంద్ర సంజీవులు రామకృష్ణ నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ కంపోస్ట్ తయారీ మెటీరియల్ పంపిణీ



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందికి హోమ్ కంపోస్ట్ తయారీ మెటీరియల్ పంపిణీ చే శారు.హోమ్ కంపోస్టు తయారు చే యుటకు బిన్లు,మెటీరియల్ను అం దించినట్లు మున్సిపల్ కమిషనర్ జ బ్బార్ మియా తెలిపారు.ఆంధ్ర ప్రదే శ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కా ర్యక్రమంలో భాగంగా మెప్మా సిబ్బం ది వారి ద్వారా పట్టణము యందు హోమ్ కంపోస్టు తయారు చేయుట కు బిన్నులు మరియు మెటీరియల్ పంపిణీ చేయడం జరిగినదని ము న్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మి యా తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాష,మెప్మా టి.ఎం.సి చంద్ర శేఖర్,సి.ఓ షరీఫ్,స్వర్ణ ఆంధ్ర కో ఆర్డినేటర్ వెంకటేష్,ఆర్.పి లు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్‌తో వేగవంతమైన రిజిస్ట్రేషన్ సేవలు

**కనేకల్- సూర్య వాస్తవం:** భూములు, స్థలాలు మరియు ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు గతంలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉండేవి. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం ప్రస్తుతం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతోంది అని కనేకల్ సబ్-రిజిస్ట్రార్ బసవరాజు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, స్లాట్ బుకింగ్ ద్వారా ముందుగానే సమయం కేటాయించుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే పూర్తవుతుందని చెప్పారు. దీంతో కార్యాలయాల్లో రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు.ఇకపై రిజిస్ట్రేషన్ కోసం రోజులు తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సులభంగా స్లాట్ బుక్ చేసుకుని సేవలు పొందవచ్చని ఆయన సూచించారు. ప్రజలందరూ ఈ విధానాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హేమలత, అటెండర్ సికిందర్ ఖాన్, రహమాన్, స్టాంప్ రైటర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# గ్యాస్ ఏజెన్సీలు బ్లాక్ మార్కెట్

## - సీపీయం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్

### మాగ్యాస్-మా హక్కు నినాదంతో ఉద్యమిస్తాం




**డోన్ -సూర్య వాస్తవం:** పట్టణ పరిధిలో ఉన్నటువంటి గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది గ్యాస్ ఏజెన్సీలు బ్లాక్ మార్కెట్ నిర్వహిస్తూ ప్రజలపై వ్యాపారులపై అధిక మొత్తాలను వసూలు చేస్తూ సొమ్ము చేసుకుని రోజుకి వేల రూపాయలు ప్రజల నుంచి వ్యాపారుల నుంచి దోపిడీకి పాల్పడుతున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధం పేరుతో ప్రజలకు హోటల్స్ రెస్టారెంట్లకు అందించాల్సిన గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి మోయలేని బారాలు మోపుతా ఉంటే మరోపక్క గ్యాస్ ఏజెన్సీలు ఇదే అదునుగా చేసుకొని బ్లాక్ మార్కెట్ దందా చేస్తూ అధిక మొత్తంలో దోపిడీకి పాల్పడతా ఉంటే వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఎటువంటి పర్యవేక్షణలు లేకుండా మినకుండిపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు.గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని వారన్నారు.కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు.కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.మా గ్యాస్-మా హక్కు" నినాదంతో సీపీయం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిం చనున్నట్లు ప్రకటించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో చిన్న రహిమాన్, షేమిమ్ బేగం పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: కలెక్టర్

### బిపి చెకప్ చేయించుకున్న జిల్లా కలెక్టర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## జర్నలిస్టుల మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం: 136 మందికి పైగా వైద్య పరీక్షలు

**శ్రీ సత్య సాయి - బ్యూరో సూర్య వాస్తవం:** అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధుల కోసం పుట్టపర్తిలోని ముస్లిం షాదీ ఖానాలో గురువారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా బీపీ పరీక్షలు చేయించుకుని, వైద్య ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే మీడియా మిత్రులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు..గతంలో రెవెన్యూ సిబ్బందికి నిర్వహించినట్లుగానే, ఇప్పుడు జర్నలిస్టులకు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు జర్నలిస్టులకు ఆరోగ్యంపై అవగాహన ఉంటే, అది సమాజంలో చైతన్యం తీసుకురావడానికి





దోహదపడుతుందని పిలుపునిచ్చారు. శిబిరంలో 136 మందికి పైగా జర్నలిస్టులకు ఈసీజీ, 2డి ఎఖో, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, విటమిన్ టెస్టులతో పాటు కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, న్యూరో ఫిజీషియన్ వంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూదన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మీడియా మిత్రులకు డిఐపిఆర్ఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### పులివెందుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ

# అందుబాటులో ఉంటా



## ప్రజాదర్బార్లో బిటెక్ రవి

**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం 'ప్రజా దర్బార్' కార్యక్రమం బీటెక్ రవి అధ్యక్షతన నిర్వహించగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల విన్నపాలను స్వయంగా స్వీకరించాను. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, వారికి మెరుగైన సేవలందించడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం.అని,ప్రజల నుండి అందిన అర్జీలపై తక్షణమే స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకమైన పాలనను అందిస్తామని మీకు భరోసా ఇస్తున్నాను. మీ కష్టసుఖాల్లో తోడుంటూ, పులివెందుల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను.అని భరోసా ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నాయుడుపేటలో చైన్ స్నాచర్ల బీభత్సం

### పట్టపగలు మహిళ మెడలో నాలుగు సవర్ల బంగారు చైన్ అపహరణ

### వాటర్ ప్యాకెట్ అడిగి మోసం చేసిన దుండగులు

### చాక్లెట్ ఇస్తుండగా మెరుపువేగంతో చైన్ లాక్కుని పరారీ



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** నాయుడుపేట పట్టణంలో చైన్ స్నాచర్ల ఆగడాలు రోజురోజుకు పెరుగుతూ మహిళల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. గురువారం పట్టపగలు జరిగిన ఘటనలో మహిళ మెడలోని నాలుగు సవర్ల బంగారు చైన్‌ను దుండగులు లాక్కొని పరారయ్యారు. స్థానికుల సమాచారం ప్రకారం నాయుడుపేట పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గిరిజమ్మ తన ఇంటి ముందు చిన్న అంగడి నిర్వహిస్తూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె దుకాణం వద్దకు వచ్చి వాటర్ ప్యాకెట్ కావాలని అడిగారు. తాను వాటర్ ప్యాకెట్లు అమ్మడం లేదని గిరిజమ్మ చెప్పడంతో చాక్లెట్ కావాలని కోరారు.గిరిజమ్మ చాక్లెట్ ఇవ్వడానికి ముందుకు రాగానే దుండగులు మెరుపు వేగంతో ఆమె మెడలో ఉన్న నాలుగు సవర్ల బంగారు చైన్‌ను లాక్కొని బైక్‌పై పరారయ్యారు. దీంతో బాధితురాలు వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పట్టణంలో పట్టపగలు ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో మహిళలు భయాందోళనలకు గురవుతున్నారు. చైన్ స్నాచర్లను అదుపులోకి తీసుకుని పట్టణంలో పకడ్బందీగా గస్తీ నిర్వహించాలని స్థానిక ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

# పాదచారుల వేసవి తాపాన్ని తీర్చడం సామాజిక బాధ్యత

### - పట్టణంలో పలు చలివేంద్రాలను ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం:** బాటసారుల, ప్రయాణికుల వేసవి తాపాన్ని తీర్చే చర్యలు సామాజిక బాధ్యత అని చలివేంద్రాల ఏర్పాటు సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.



పులివెందుల పట్టణంలో బహుజనులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా వైకాపా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మోర్ సూపర్ మార్కెట్ వద్ద మరియు పార్నపల్లి బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాలను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం వందల సంఖ్యలో బాటసారులు, ద్విచక్ర వాహనదారులు, దినసరి కూలీలు, వృద్ధులు సంచరించే ప్రధాన ప్రాంతాలలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాల ఏర్పాటు మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోడి రమణ, రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, పులివెందుల పట్టణ, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి నాయకులు సోపాల వీర, పద్మనాభ రెడ్డి, రసూల్ ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.